SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర పత్రిక చందా వివరాలు

	సెలవుల్యారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	20-30	26-00
అర్ధ సంవత్సరం	10-40	13-00
మూడు నెలలకు	5-20	6-50
విడి ప్రతి	0-40	

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక చందా
సంవత్సరం చందా 54
అర్ధ సంవత్సరం 27
త్రైమాసములు 13-50
నెల చందా 4-50
మేనేజరు, ఆంధ్రపత్రిక.

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ శుక్రవారం 18-12-1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుట 57 సంచిక 254 6 పుటలు 12 పైసలు

303512

అక్రమసాగుకువిధించిన పెనాల్టీలకురాయితీలు:ప్రభుత్వనిర్ణయం

గండిసాగుపైని భూములపై పూర్తిగా మినహాయింపు

తక్కిన సందర్భాలలో నీటితీరువకు రెటింపు మించకుండాజుల్మానా: ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : అక్రమ సాగుపై విధించే పెనాల్టీల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి నేడు శాసనసభలో కొన్ని రాయితీలను ప్రకటించారు.

ముఖ్యమంత్రి ప్రకటించిన రాయితీలు యీ విధంగా ఉన్నాయి:

(1) కాలువకు గండి కొట్టకుండా అక్రమంగా సాగుచేసే సందర్భాలలోను ఈ అక్రమ సాగువల్ల మామూలు ఆయకట్టుకు ఏ విధమైన నష్టము లేకుండా ఉండే సందర్భంలోను పెనాల్టీలను పూర్తిగా రద్దుచేసి, మామూలు నీటితీరువకు మాత్రం వసూలు చేస్తారు.

(2) ఇతర సందర్భాలలో ఆయా కేసుల పరిస్థితుల నన్నిటినీ జిల్లా కలెక్టర్లు పరిశీలించి, పెనాల్టీ మొత్తాన్ని నిర్ణయిస్తారు. అయితే ఆ పెనాల్టీ మొత్తం (మామూలు నీటి తీరువ కాక) మామూలు నీటి తీరువకు రెండు రెట్లు మించకూడదు.

కేసులను, అప్పీళ్ళను ఆయా నిర్ణయం దృష్ట్యా పరిష్కరించవలసిందని అందరు జిల్లా కలెక్టర్లను, రెవిన్యూబోర్డును కోరాయి.

అయితే సాగుకునీటిని తీసుకోవడాన్ని నిబంధనల ద్వారా క్రమబద్ధం చేసి, ఆ నిబంధనలను రైతులంతా సరిగా పాటిస్తే తప్ప సాగుకు నీటిని క్రమబద్ధంగా వినియోగించడంఅసాధ్యం కాగలదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ముఖ్యంగా నీటివనరులకు గండికొట్టడాన్ని, నష్టం కలుగజేయడాన్ని తీవ్రంగా పరిగణించి వేరుస్థలాపై కఠిన చర్య తీసుకోవలసి ఉంది.

ఈ రాయితీలు ఇవ్వడానికి గల పరిస్థితులను ముఖ్యమంత్రి యిలా వివరించారు:

"ప్రభుత్వం నీటివనరుల నుంచి అక్రమంగా సాగుచేసే సందర్భాలలోను ఈ అక్రమ సాగువల్ల మామూలు ఆయకట్టుకు ఏ విధమైన నష్టము లేకుండా ఉండే సందర్భంలోను పెనాల్టీలను పూర్తిగా రద్దుచేసి, మామూలు నీటితీరువకు మాత్రం వసూలు చేస్తారు.

(2) ఇతర సందర్భాలలో ఆయా కేసుల పరిస్థితుల నన్నిటినీ జిల్లా కలెక్టర్లు పరిశీలించి, పెనాల్టీ మొత్తాన్ని నిర్ణయిస్తారు. అయితే ఆ పెనాల్టీ మొత్తం (మామూలు నీటి తీరువ కాక) మామూలు నీటి తీరువకు రెండు రెట్లు మించకూడదు.

కేసులను, అప్పీళ్ళను ఆయా నిర్ణయం దృష్ట్యా పరిష్కరించవలసిందని అందరు జిల్లా కలెక్టర్లను, రెవిన్యూబోర్డును కోరాయి.

అయితే సాగుకునీటిని తీసుకోవడాన్ని నిబంధనల ద్వారా క్రమబద్ధం చేసి, ఆ నిబంధనలను రైతులంతా సరిగా పాటిస్తే తప్ప సాగుకు నీటిని క్రమబద్ధంగా వినియోగించడంఅసాధ్యం కాగలదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

ముఖ్యంగా నీటివనరులకు గండికొట్టడాన్ని, నష్టం కలుగజేయడాన్ని తీవ్రంగా పరిగణించి వేరుస్థలాపై కఠిన చర్య తీసుకోవలసి ఉంది.

ఈ విషయాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించింది. మొదట తరగతి నీటి వనరులకు సంబంధించి పెనాల్టీల మొత్తాన్ని స్థానిక అధికారులే తగ్గించవచ్చు. మొదట తరగతి నీటి వనరులకింద మొదటి సారిగాని, రెండవసారి అంతకు మించి అక్రమ సాగు చేసిన సందర్భాలలో ప్రస్తుత నిబంధనల ప్రకారం మామూలు నీటితీరువకు నాలుగు రెట్లు ఉండేటట్లు తప్ప పెనాల్టీని తగ్గించే వీలులేదని ప్రభుత్వం గమనించింది. తత్ఫలితంగా, దుర్భిక్షంవల్లను వాయిదా వేసిన బకాయిలను, ఈ ఏడాది తమ్ములమకలిసి వర్తమాన వసూలీలో వసూలు చేయడంతో పాటు యీ హెచ్చు పెనాల్టీలు రైతులకు భారంకాగలవని కూడా ప్రభుత్వం భావించింది.

ఈ పరిస్థితుల నన్నిటినీ గమనించి, 1976వ ఫసలీ నుంచి 1379వ ఫసలీ వరకు అక్రమ సాగుపై విధించిన పెనాల్టీలకు పైన పేర్కొన్న రాయితీలు ఇవ్వాలని ప్రభుత్వం నిశ్చయించింది."

—:o:—

బసవరాజు సోదరులచే నిజాం భూముల కొనుగోలు

అసెంబ్లీలో ప్రశ్నలు: ఆరోపణలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు సోదరులకు, పరూర్‌నగర్‌లో భూముల కేటాయింపును గూర్చి వచ్చిన ఒక వ్యక్తి వ్యవహారి ప్రశ్న ఆధారంగా జయలలితరావు ఉప ప్రశ్నలలో అక్కడ దాదాపు 40 ఎకరాల భూమికి నిజాంకు దరఖాస్తు పెట్టిన వారిలో రెవిన్యూమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి కూడా ఉన్నారనే విషయం నేడు శాసనసభలో బయటపడింది.

1961లో శాసన సభ్యుడుగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రిగా శ్రీ తిమ్మారెడ్డి నిజాం సంస్థ భూములకు 40 ఎకరాల చేరకు దరఖాస్తు పెట్టిన మాట వాస్తవమా అని శ్రీ జి.రాజారాం అడుగగా, నిజమేనని, తమతో పాటు మరి కొందరు కూడా ఉన్నారని, అయితే ఆ విషయమై తాను తరువాత పట్టించుకోలేదని రెవిన్యూ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి బదులు చెప్పారు.

తీగె కదిలిస్తే డొంక అంతా కదిలిందని ఒక సభ్యుడు అనగా సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి శ్రీ తిమ్మారెడ్డి రెవిన్యూమంత్రిగా ఉన్నందువల్ల ఆ ప్రశ్నను వారు అడిగారని చెప్పారు.

రాజా రామచంద్రారెడ్డి, శ్రీ కోన ప్రభాకరరావు అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానంగా దాదాపు 300ల ఎకరాల భూమి శ్రీ రాజా సోదరులకు ఇవ్వబడింది, మొత్తం 776 ఎకరాల భూమిలో నిజాం స్టాంపుది అని చెప్పినందువల్ల 501 ఎకరాలు వారికి తిరిగి యివ్వబడినవి, అప్పటి కలెక్టరు బాచమరిదికి కూడా కొంత భూమి అందులో ఉన్నదని, ఈ వ్యవహారాన్ని గూర్చి ఫిర్యాదులు రాగా రెవిన్యూ బోర్డు వారు విచారిస్తున్నారని రెవిన్యూ మంత్రిచెప్పారు.

ఈ విషయమై దర్యాప్తుమ ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నానని, శ్రీ రాజా రెవిన్యూ మంత్రిగా ఉండగానే సభకు చెప్పారని సభాపతి జ్ఞప్తి తెచ్చారు. ఈ సమయంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిజాం సంస్థ భూముల జాబితాలో రాజా సోదరులకు ఇచ్చిన భూముల సర్వే నెంబర్లు ఉన్నవన్నందుకు కాగితం ప్రతిని సభాపతికి అందజేశారు.

శ్రీ వి. వి. మినన్ ఉన్నవన్నందుకు కాగితాన్ని ఇవ్వాలని, ఇస్తే అందులో ఇది లేదని తాము బుజువు చేయగలమని కాంగ్రెసు సభ్యుడు శ్రీ రాజారామచంద్రారెడ్డి అన్నారు.

ఒక భూమి నందు ప్రభుత్వానిదే అని నిర్ణయించిన దాన్ని మళ్లీ పునర్విమర్శ చేసే అధికారం తెలంగాణా జిల్లాలలో కలెక్టరులకు ఉన్నదని, శాసన సభ్యుడుగానని, మంత్రిగానని లేనప్పుడు శ్రీ రాజా ఈ భూమి కొనుక్కున్నారని, శ్రీ జె. చొక్కారావు చెప్పారు. ఈ విషయమై దర్యాప్తు అయిపోయిందని కూడా అన్నారు.

ఆ ఒప్పందం సభవారికి అంద జేయడానికి రహస్య పత్రమని రెవిన్యూమంత్రి అన్నారు.

శ్రీ తాపీటి వీరరాములు వేసిన ప్రశ్నకు సమాధానంగా తమ దగ్గర వివరాలు లేవని రెవిన్యూమంత్రి అన్నారు. ఇందులో అభ్యంతరకరమైంది ఏదీ లేదని, నిజాం భూములనే వారు కొనుక్కొన్నారని ప్రతిపక్ష నాయకుడు శ్రీ నూకల రామచంద్రారెడ్డి అన్నారు.

ఎకరం రు 125 చొప్పున మీరు కొంత భూమి కొన్నదానికి దరకాస్తు చేయలేదా అని శ్రీ జి. రాజారాం రెవిన్యూ మంత్రిని అడిగారు. భూములు అమ్మితామంటుంటే దరఖాస్తు పెట్టామని, తరువాత ఆ వ్యవహారం గూర్చి తాము ప్రయత్నించలేదని, రెవిన్యూమంత్రి శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. సమాచారం రెవిన్యూ మంత్రి దగ్గర ఉన్నప్పుడు అవుమానాలకు తావు లేకుండా మంత్రి సమాధానం చెప్పడం

ప్రత్యేక తెలంగాణా వాదం దేశ సమైక్యతకు హానికరం

అష్టసూత్ర ప్రణాళికపై అసెంబ్లీ చర్చలో జవాబిస్తూ ఉపముఖ్యమంత్రి హెచ్చరిక రాష్ట్ర సమైక్యతకే అందరూ కృషి చేయాలని ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 17 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర వాదం, ఈ రాష్ట్రానికేగాక, దేశం మొత్తానికే ముప్పుతెచ్చే వినాదమని గ్రహించాలని, వెనుకబడిన ప్రాంతాల శీఘ్రగతిన అభ్యుదయం సాధించడానికి, రాష్ట్రసమైక్యతా పరిరక్షణకు ప్రజలంతా దీక్షాబద్ధులు కావాలని, నేడు శాసనసభలో ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు ఉద్బోధించారు.

ప్రధాని అష్టసూత్రప్రణాళికపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, ఆయన పై విధంగా అన్నారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సభాధ్యక్ష స్థానంలో వున్నారు.

ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, గతజనవరి 19 న జేసిన వివిధ పక్షాల నాయకులు చేసిన ప్రతిజ్ఞను ఈ సందర్భంలో గుర్తు చేశారు.

తెలంగాణావారికిముఖ్యమంత్రిపదవిఅప్పగించి రాజకీయ పరిష్కారాన్ని సాధించాలనే తమ మాటకు ఉన్న ముఖ్యమంత్రి ఏమి చెబుతారని, ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రశ్నించగా, ప్రతిపక్షనాయకుల కోర్కెనుతీర్చడానికి తామయితేంతమాత్రం సిద్ధంగాలేమని, ముఖ్యమంత్రి నిస్సందేహంగా ప్రకటించివున్నారని, ఉప ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

అష్టసూత్రి ప్రణాళిక ప్రతిపాదనలో కేంద్రానికి ఏమి నిమిత్తం వున్నదని, ప్రతిపక్ష నాయకులు చేసిన విమర్శలను ఉప ముఖ్యమంత్రి ఖండిస్తూ, రాజ్యాంగం ప్రకారం వెనుకబడిన ప్రాంతాల సత్వరాభివృద్ధి జరిగేటట్లు చూసే విధ్యుక్త ధర్మం తమపై వున్నదని ప్రధాని అందుకు సంబంధించిన అధికారాన్ని కూడా ఉదహరించారని అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారానికి, ఉద్యోగుల, నిధులసమస్యల పరిష్కారానికి గత జనవరి 19 నుంచి ముఖ్యమంత్రి చేసిన కృషిని వివరిస్తూ, కుమార్ లలిత నివేదికను అంగీకరించినందువల్ల, భార్గవా సంఘాన్ని ప్రధాని నియమించారని, అందులో సుప్రీం కోర్టు న్యాయమూర్తి, ఆర్థికవేత్త పరిపాలనానుభవం కలవారు వున్నారని, భార్గవా సంఘంవారు తెలంగాణా మిగులు 28 కోట్ల 34 లక్షలు అని చెప్పినప్పటికీ, తెలంగాణా వెనుకబడిన ప్రాంతం గనుక 45 కోట్ల వరకు ఖర్చుపెట్టడానికి అంగీకరించారని, ఈ రెండేళ్లలో తెలంగాణా ప్రత్యేక అభివృద్ధి పథకం క్రింద 18 కోట్ల రూపాయలు వెచ్చించబడినవని, ఉప ముఖ్యమంత్రి వివరించారు. నాలగవ ప్రణాళికలో వివిధ శాఖల క్రింద 267 లక్షల ఖర్చు కావస్తున్నదన్నారు.

తెలంగాణా మొక్కబడిన స్థితికి కారణాలు అన్వేషించి ఒక సమగ్రమైన పథకాన్ని సూచించ వలసిందిగా కోరుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రవీణుల సంఘాన్ని నియమించిందని, రాజకీయ లాభాలు పొందాలనుకుంటే అది సాధ్యమయ్యే వ్యవహారం కాదని, దేశ సమైక్యత కాపాడే బాధ్యత మనపై వున్నదని, ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక అదనపు ప్రధాన కార్యదర్శిని నియమించడం, పబ్లిక్‌వర్క్స్ శాఖలో అదనపు అధికారాలు యివ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

నాయీ సంఘం నివేదిక రాకపూర్వమే కలెక్టర్లు నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలను స్థానికులకే యివ్వడం ఏర్పాటు చేశారని, ముల్కీ నిబంధనలు అమలులో వుంటాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమైక్య జాబితా తయారీలో కూడా గెజిటెడ్ ఉద్యోగాలలో 3,565 వుంటే 2590 క్రమబద్ధం చేయబడినవని ఆయన అన్నారు. 1166 ఇంజనీరు పదవులలో ఆరేడు వందల విషయం యింకా పరిష్కారం కావలసి వున్నదని, ఆయన పేర్కొన్నారు. నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలలో 16,081 లో దేవాదాయ శాఖకు చెందిన 83 మాత్రమే యింకా పరిష్కారం కావలసి వున్నదన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణా వస్తే తెలంగాణా సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అనుకోవడం భ్రమ అనీ, మిగులు నిధులు విషయంలోకూడా ఒక న్యాయమూర్తి తీర్పు యిచ్చాక, అంతులేకుండా తగాదా కొనసాగడం తగదని చెప్పారు. ఉద్యోగుల జాబితాలు, వ్యవస్థ రెండు ప్రాంతాలకు వేరుగా చేయడానికి ప్రత్యేక రాష్ట్రవాదులు సిద్ధంగా వున్నారా అని ఆయన అడిగారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. నరసారెడ్డి ప్రసంగిస్తూ నిధుల విషయంలో న్యాయమూర్తి సంఘం నివేదికను, ప్రధాని పోనీని పురస్కరించుకుని, పరిష్కారానికి బద్ధులు కావాలని చెప్పారు. 107 కోట్ల రూపాయలు కావాలని ప్రాంతీయ సంఘం అడిగినప్పుడు కేవలం రెవిన్యూ అంశాలపే దృష్టిలో పెట్టుకున్నారు. గాని, బడ్జెట్ సూత్రాలు, అకౌంటింగ్ పద్ధతులు పాటించకమందు జమా ఖర్చు జరగాలని, ముందు పాటించబడుతుందని ఆయన అన్నారు. ఖర్చు ఏవిధంగా కావాలన్నది 1956 ఒప్పందం స్పష్టంగా చెప్పలేదని, తర్వాత ఆర్థిక శాఖ సంప్రదింపులో ఖర్చుల లెక్కలు, పద్ధతులు రూపొందించబడ్డాయని అయిన పేర్కొన్నారు. కుమార్ లలిత్ 38 కోట్లు రూపాయలని చెప్పగా, భార్గవా సంఘం 30 కోట్లు అని చెప్పిందని, ఏమైనా తెలంగాణా ప్రాంతం అభివృద్ధి జరిగేవిధంగా ఈ సమస్యను పరిష్కరించుకుని వ్యవహరించాలిగాని, తగాదాలు పెంచుకోవడం వల్ల లాభంలేదని ఆయన హితవు చెప్పారు.

తెలంగాణా ఐక్యసంఘటన సభ్యుడు శ్రీ కె. లక్ష్మీనరసింహారావు ప్రసంగిస్తూ, సంఘాలు వేసినందువల్ల సమస్యలు పరిష్కారం కావని, పరిష్కారం జరగాలనే దృఢసంకల్పం, ఆ సంకల్పాన్ని అమలుపరచే కార్యక్రమం ఉండాలని అన్నారు.

శ్రీ బద్రీవిశాల్ పిట్టి (ఎస్.ఎస్.పి.) మాట్లాడుతూ, అష్టసూత్ర ప్రణాళిక ఎల్లా సాధించేదేమో ఉండదని అన్నారు.

జనసంఘం సభ్యుడు శ్రీ పి. జంగారెడ్డి ప్రసంగిస్తూ, రాజకీయ దృష్టితో రాష్ట్ర పునర్నిర్మాణానికి కేంద్రం మరొక సంఘాన్ని నియమించాలని కోరారు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి.) ప్రసంగిస్తూ ఈ సంఘాలన్నీ తాత్కాలిక ప్రయోజనాలు సాధించేవని, ఆంధ్రప్రదేశ్ సమైక్యతను రక్షించే మార్గాలను చూడాలని అన్నారు. డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు (ప్రతిపక్ష కాంగ్రెసు నాయకుడు) మాట్లాడుతూ, అష్టసూత్ర ప్రణాళిక అష్ట దిగ్బంధనమైందన్నారు.

గౌరవ సభ్యులు ఉపమాటాలు పోగుగుల అభివర్ణించినవారికన్నా ఉన్నాయి ఆయన అన్నారు.

పాట్టి శ్రీరాములు మరణంలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా యిచ్చి రాష్ట్ర సమైక్యతకు కృషి చేయవలసిందని డాక్టర్ చలపతిరావు చెప్పారు.

కేంద్రంలో శ్రీమతి గాంధీ, రాష్ట్రంలో

(మిగతా 2 వ పేజీలో

అస్సాంలోకి మిజోల అక్రమ ప్రవేశం

షిల్లాంగ్, డిసెంబర్ 17 : సుమారు రెండు వందల మంది మిజో విద్రోహులు, నిర్వంధక కార్యకలాపాలు సాగించడంకోసం, తూర్పు పాకిస్తాన్ నుంచి అక్రమంగా అస్సాంలోని మిజో కొండల జిల్లాలో ఈ ఏడాది ప్రవేశించారని అస్సాం ఉపముఖ్యమంత్రి శ్రీ జె. పి. త్రిపాటి నేడిక్కడ చెప్పారు.

శాసనసభలో ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ మిజోలలో కొందరిని భద్రతా దళాలవారు, పోలీసులు అరెస్టు చేశారని, భారీ పరిమాణములో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు వారి నుంచి స్వాధీనపర్చుకోవడమైనవని ఆయన తెలిపారు.

15 వందల మంది మిజో విద్రోహులు తూర్పు పాకిస్తాన్‌లో తలదాచుకున్నారని ఆయన పేర్కొన్నారు.

కచార్, మణిపుర్, ఖాసీ, జైంటియా కొండల జిల్లాలు, కామరూప్ జిల్లాలలో మైదాన ప్రాంతాలలో కూడా నిర్వంధక కార్యకలాపాలు జరపడం కోసం, మిజో విద్రోహులు ఆ ప్రాంతాలలో అక్రమంగా ప్రవేశించారని మంత్రి తెలిపారు.

నిర్వంధ కార్యకలాపాలు, గెరిల్లా యుద్ధాలలో నాగా, మిజో, కుకీ విద్రోహులకు శిక్షణ యివ్వడానికి తూర్పు పాకిస్తాన్‌లోని చిటాగాంగ్ పర్వత ప్రాంతంలో శిక్షణ శిబిరం నిర్వహించబడుతున్నట్లు గూఢచారి వార్తలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు.

ఆంధ్ర మంత్రుల ప్రవర్తనపై దర్యాప్తు

సంఘాన్ని నియమించాలని లోక్‌సభలో డిమాండు

విజిపి: సభలో అలజడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

రాష్ట్ర హైకోర్టు ఇటీవల చేసిన విమర్శలదృష్ట్యా ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సభ్యుల ప్రవర్తనను గురించి దర్యాప్తు జరపడానికి ఒక సంఘాన్ని నియమించాలని శ్రీ మధులిమాయే నేడు లోక్‌సభలో కోరారు.

శ్రీ లిమాయే ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు సభలో అలజడి రేగింది.

పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సమస్యను ప్రస్తావించడంలో శ్రీ లిమాయేకు గల వాక్కును కొత్తకాంగ్రెసు సభ్యులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ ముషీర్ అహ్మద్‌ఖాన్‌లు అడే పనిగా సవాలు చేస్తూ వచ్చారు. పై సంగతిని గురించి క్లుప్తంగా ప్రస్తావించడానికి తాను శ్రీ లిమాయేకు అనుమతి ఇచ్చానని సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ చెప్పినప్పటికీ కొత్త కాంగ్రెస్ సభ్యులిద్దరూ నిరసన తెలుపుతూనే వున్నారు.

ఈ వ్యవహారం ఇచ్చితంగా పార్లమెంట్ నిబంధనల పరిధిలోనిది తాను భావిస్తున్నానని, అందుచేత మాట్లాడేటప్పుడు జాగరూకత వహించాలని శ్రీ ధిల్లాన్ శ్రీ లిమాయేకు హెచ్చరిక కావించారు. ఈ రకమయిన వ్యవహారాలలో కేంద్రం జోక్యం చేసుకొన్న సంప్రదాయం ఒకటి వున్నదని శ్రీ లిమాయే అన్నారు. సర్దీయ ప్రతాప్‌సింగ్ కైరాన్ (పంజాబ్ ముఖ్యమంత్రి) కేసును ఆయన ఉటంకిస్తూ కేంద్రం అప్పుడు ఈ కేసు నివారణకోసం ఒక దర్యాప్తు సంఘాన్ని నియమించినదని ఆయన తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారు తమ ముందుకు వచ్చిన ఒక కేసునుపై తీర్పు చెబుతూ ముఖ్యమంత్రితో సహా నలుగురు మంత్రులను విమర్శించారని శ్రీ లిమాయే చెప్పారు. అటవీశాఖామంత్రి తన అధికారాలను వినియోగించడంలో పక్షపాతం చూపడమేకాక, రాజ్యాంగాన్ని కూడా ధిక్కరించారని కోర్టువారు చెప్పారన్నారు. ఆ మంత్రి బాధ్యతతో వ్యవహరించలేదని కూడా కోర్టువారు చెబుతూ ప్రభుత్వ ఆస్తిని సొంత ఆస్తి అన్న పద్ధతిలో వ్యవహరించారు అని కూడా చెప్పడం జరిగిందని శ్రీ లిమాయే వివరించారు.

దీనిపై ప్రతిపక్షాల నుంచి సిగ్గు సిగ్గు అన్న కేకలు వినిపించాయి.

జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయి, అక్కడి మంత్రులు పక్కా సోషలిస్టులుగా కనిపిస్తున్నారని రిమార్కు చేశారు.

శ్రీ లిమాయె సూచనను శ్రీ వాజపాయి, పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్.ఎన్.ద్వివేది బలపరచారు.

శ్రీ వాజపాయి మాట్లాడుతూ ఈమధ్యనే ఆ రాష్ట్రంలో ఎరువులకు కుంభకోణం కూడా జరిగిందని, ఆంధ్రప్రదేశ్ శాసనసభ పబ్లిక్ అకౌంట్సు కమిటీ దీనిపై కొన్ని వ్యాఖ్యానాలు కూడా చేసిందని, కనుక దర్యాప్తుసంఘ నియామకం అవసరమని అన్నారు.

శ్రీ హేంబారువా ఉద్రేకంగా మాట్లాడుతూ, మంత్రులు రాజ్యాంగాన్ని ధిక్కరించారని హైకోర్టు తీర్పు చెప్పినప్పుడు, ఆ వ్యవహారాన్ని చూడవలసిన బాధ్యత పార్లమెంటుకు కలదని వాదించారు.

శ్రీ ద్వివేది ప్రసంగిస్తూ దీనిని గురించి రాష్ట్రపతికి నివేదిక సమర్పణ జరిగిందని, కేంద్ర ప్రభుత్వానికి ఈ విషయం దళులు పడిందని, తప్పకుండా దర్యాప్తుసంఘం ఏర్పాటు జరగాలన్నారు.

ఈ వ్యవహారంలో రాష్ట్ర శాసన సభకు కూడా సంబంధం ఉందని ఎఫ్‌పతి అన్నారు.

హైదరాబాదులో జనరల్ మానెక్‌షా

హైదరాబాదు, డిసెంబరు 17: ఈ సమీపంలోని హకీంపేటలో గల విమాన బలకేంద్రం తాలూకు ఫైటర్ విమానాల శిక్షణ విభాగంలో ఈ బ19 తేదీ ఉదయం 8—30 గంటలకు ఫైలట్లు, నావిగేటర్లు విద్యార్థులు కవాతును పదాతి బలసేనాని జనరల్ ఎస్. హెచ్. ఎఫ్. జె. మానెక్‌షా సమీక్షిస్తారు.

జనరల్ మానెక్‌షా, ఆయన సతీమణి 18వ తేదీన ఇక్కడకు వస్తారు.

పణాళికేతర ఖర్చు తీవ్రంగా తగ్గింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పణాళికేతర ఖర్చు అకస్మాత్తుగా పెరిగినందువల్ల, ప్రణాళికకు కావలసిన వనరులు సమకూరకపోయినందువల్ల, బడ్జెట్ కేటాయింపులను "క్షుణ్ణంగా సమీక్షించి" ప్రణాళికేతర ఖర్చు తీవ్రంగా తగ్గించవలసిందని, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ అన్ని మంత్రిత్వ శాఖలను కోరింది.

ప్రణాళికేతర ఖర్చు పెరుగుదల, ఈ దాదిలోను, వచ్చే ఏడాదిలోను నాలుగు లేక అంతకు మించి ఖండరాదని, ఆర్థిక మంత్రిత్వశాఖ సూచించింది. వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాలు ప్రస్తుతం తయారు యబడుతున్నాయి.

వివిధ పద్దుల క్రింద పెరుగు పాధనకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ, వివిధ శాఖలకు కొన్ని మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది.

పోలీసుశాఖ, పరిపాలనా సంబంధమైన ఖర్చు మొదలైనవి నాటికి జరిగిన కేటాయింపులు లగ్గించడంద్వారా ఈ ఏడాది 11 కోట్ల రూపాయలు పొదుపు చేయవచ్చునని, ఆర్థిక మంత్రిత్వశాఖ భావిస్తున్నది.

రాజీనామాలకు మైసూరు సర్వపక్ష ఎం. పి. ల నిర్ణయం

మహాజన్ నివేదికపై కేంద్రం తగు నిర్ణయాలు చేయాలని హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబర్ 17

మైసూరు-మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై మహాజన సంఘం నివేదికను కేంద్ర ప్రభుత్వం అమలు జరిపే విషయంలో తమ సీట్లకు రాజీనామా చేయగలమన్న పూర్వ నిర్ణయాన్ని మైసూరు పార్లమెంటు సభ్యులు నేడు పునరుద్ఘాటించారు.

అవసరమైతే, మైసూరు శాసన సభ్యులు కూడా బలాగే చేయాలని కోరగలమనికూడా ప్రకటించారు.

మైసూరుకు చెందిన అన్ని పార్టీల పార్లమెంటు సభ్యులు నేడిచ్చిన సమాచారమైన ఈ నిర్ణయానికి వచ్చారు.

మహాజన్ సంఘం నివేదికను రేపు ఏదో ఒక సమయంలో పార్లమెంటుకు ప్రభుత్వం సమర్పించవచ్చునని తెలుస్తున్నది.

ఈ నిర్ణయానికి రావడానికి ముందు మైసూరు పార్లమెంటు సభ్యులు ప్రధానిని కలుసుకొని, వివాదాస్పదమైన ఈ నివేదికపై ప్రభుత్వం తగు నిర్ణయాలు చేయకుండా తన బాధ్యతను విస్మరించి వ్యవహరించరాదని కోర్కె వక్కాణించారు.

మహాజన్ నివేదికను పార్లమెంటుముందు ఉంచరాదని, పరస్పరం సంప్రతింపులద్వారా మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు ఒక ఒప్పందానికి రాగల అవకాశాలు లేకుండా చేయరాదని కూడా మైసూరు ఎం. పి.ల ప్రధానికి సూచించారట.

ఆ దశ దాటి పోయిందని, ప్రధాని వీరికి సమాధానమిచ్చారట. ఉభయులకు ఆమోదయోగ్యమైన పరిష్కార సాధనకు గతంలో అనే ప్రయత్నాలు జరిగాయని, ఇప్పుడిని ఇంకా సాధ్యమని తాను భావించడంలేదని కూడా ప్రధాని అన్నారట.

మహాజన్ నివేదికను, పరిశీలించి ఏతా సాధన లేకుండా పార్లమెంటుకు అందజేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది. దానిపై సభ్యులు కావాలంటే, సవరణ కోరవచ్చు. అంటే, ఈ నివేదికపై చర్చ అంటూ జరిగితే, అది వచ్చే పార్లమెంటు సమావేశాలలో మాత్రమే సంభవం గానున్నదని, ఎందుచేతనంటే శుక్రవారంతో పార్లమెంటు ఆవరణ సభల సమావేశాలు శుక్రవారం నుంచి నిరవధికంగా వాయిదా పడవలసి ఉన్నది.

భానుప్రకాష్ రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబరు 17 : పార్లమెంటు సభ్యుడు, నరసింగర్ మాజీ సంస్థానాధీశుడు అయిన శ్రీ భానుప్రకాశ్ కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ నుంచి తాను రాజీనామా చేస్తున్నట్టు నేడు ప్రకటించారు.

రాజభరణాలు, ప్రత్యేక హక్కులపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పురస్కరించుకొని న్యాయమూర్తులపై పార్టీ సభ్యులు కొందరు చేసిన వ్యాఖ్యల మూలంగా పార్టీ పట్ల తమ విశ్వాసం దెబ్బతిన్నదని శ్రీ సింగ్ ప్రధానమంత్రి, పార్టీ నాయకురాలు అయిన శ్రీమతి ఇందిరాగాంధీకి వ్రాసిన ఒక లేఖలో తెల్పారు.

రాజభరణాల రద్దు బిల్లును వ్యతిరేకించాలనుకుంటే అది సాధ్యమయ్యే వ్యవహారం కాదని, దేశ సమైక్యత కాపాడే బాధ్యత మనపై వున్నదని, ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక అదనపు ప్రధాన కార్యదర్శిని నియమించడం, పబ్లిక్‌వర్క్స్ శాఖలో అదనపు అధికారాలు యివ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

నాయీ సంఘం నివేదిక రాకపూర్వమే కలెక్టర్లు నాన్‌గెజిటెడ్ ఉద్యోగాలను స్థానికులకే యివ్వడం ఏర్పాటు చేశారని, ముల్కీ నిబంధనలు అమలులో వుంటాయని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చిన తీర్పును ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన తెలిపారు. ఉద్యోగుల సమైక్య జాబితా తయారీలో క

ఉద్యోగములు

బ్రాంచి మేనేజరు, క్యాషియర్, క్లర్క్, బిల్ కలెక్టర్స్ మరియు కావ్వాసర్లు కావలెను. వివరములకు : బాక్స్ నెంబరు 962, మద్రాసు—12 వారికి రిప్లై పోస్టుకార్డుతో వ్రాసి తెలుసుకొనగోరడమైనది.

కనబడుటలేదు

నా S.S.L.C. రిజిస్టరు SL No. 44374 B Regd No. 30993 తేది 5—12—70 నాడు రాయచోటి బస్సుస్టాండు యందు పోయినది. దొరికిన వారు యీ దిగువ అడ్రసుకు పంప ప్రార్థన. తగిన బహుమానమివ్వబడును. K. Mastan S/o K. Gaffor Sahib, S. R. Office, OWK, Kurnool Dt.

శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయము, మోదుకూరు

మైండరు ప్రకటన

తెనాలితాలూకా మోదుకూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవాలయమునందు నూతనశాల కట్టుటకు మైండర్లు 24—12—70వ తేది మధ్యాహ్నం 1 గంట వరకు పదరు దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే వారి ఆఫీసులో తీసుకొనబడి ఆదే దినము సాయంత్రం 5 గంటలకు తెనాలి ఎండోమెంటు యిన్‌స్పెక్టరు గారిచే వారి కార్యాలయమందు తెరువబడును. మైండరులో పాటు ఎస్టిమేటు విలువమీద మూటికి రు 5/—ఒప్పున ధరావతు చెల్లించి రశీదును జతపరచి పంపవలయును. యితర విషయములు దేవాలయము ఆఫీసులో తెలిసికొనవలయును.

ఎస్టిమేటు విలువ రు 8700లు.

Ch. Varada Reddy
Executive Officer.
7—12—70

ప్రకటన

ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

ఉపాధ్యాయుల పదవీ విరమణ సమస్యపై 12వ క్యాబినెట్ రిట్ వేయుటకు 30 డిశంబరు తేది నిర్ణయించినాము. సుప్రీంకోర్టులో ఉపాధ్యాయులకు అనుకూలంగా ఇప్పటిదాక స్టే ఉత్తర్వులు విచారణ అనంతరం భాయం చేయబడినవి. సుప్రీంకోర్టులో జనవరి నెలలో విచారణకు రానున్నవి. రిట్ వేసిన ఉపాధ్యాయులకు మాత్రమే రిట్ తీర్పు వర్తించును. కనుక యీ పదవకాశము వినియోగించుకొని యావన్మంది ఉపాధ్యాయులు యీ రిట్‌లో చేరగలరు. రిటైరు అయిన ఉపాధ్యాయులకు యిట్టి స్టే ఉత్తర్వులవల్ల మరల ఉద్యోగం లభించినవి. గెజిటెడ్ హోదాగల ఉపాధ్యాయులు, ప్రైవేటు సంస్థలలోని ఉపాధ్యాయులు కూడా యిట్టి అవకాశమునకు అర్హులు. మా సహాధ్యక్షులు శ్రీ యస్. భక్తవత్సలం, యం. ఏ., ఎల్.ఎల్.బి. సుప్రీం కోర్టు న్యాయవాదులు త్వరలో ఢిల్లీ వెళ్లనున్నారు. నిరుపేదలైన ఉపాధ్యాయులు, పేద హరిజనులకు మా సలహా సేవ ఉచితం.

గొరిపర్తి మాణిక్యాలు, కార్యదర్శి,
ఆంధ్ర ప్రభుత్వ ఎయిడ్‌పాస్టాట్(రిజిస్టర్డ్).
గొడుగుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

సెంట్రల్ పి.డబ్ల్యు.డి., వైజాగ్ నోటీసు

విశాఖపట్టణం వద్ద మెసర్స్ భారత్ పాపీ స్టేట్ అండ్ వెజర్స్ లిమిటెడ్‌వారికి నివాస గృహములు కట్టుట—పేన్—I—నట్ పాడ్ టైప్ V & VI నివాస గృహములకు కంచె మరియు గేట్లు ఏర్పాటుచేయుట మనుకు సి.పి. డబ్ల్యు.డి. వారిచే ఆమోదింపబడిన మరియు అర్హతగల కంట్రాక్టర్లనుండి మరియు, ఎం. ఇ. ఎస్. రైల్వేలు మరియు రాష్ట్ర పి. డబ్ల్యు. డి. వారి క్రమమైన పట్టీలోని కంట్రాక్టర్ల వద్దనుండి సీలువేసిన అయిటంల టేబు టెండర్లు తేది 2—1—71 సా. 3 గంటల వరకు, భారత అధ్యక్షుని తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి.డబ్ల్యు.డి., 6-53-4 వాల్తేరు అప్‌లాండ్స్, విశాఖపట్టణం—3 వారిచే కోరబడుచున్నవి.

ఎస్టిమేటు విలువ రు. 29,094/—
ఎర్నెస్టుమని రు. 728/—

టెండర్లు అదే దినం సా. 3—30 గంటలకు తెరువబడును. ఎర్నెస్టుమని మొత్తమును స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో డిపాజిట్టు చేసి, పదరు చలానాను లేక రిజర్వు బ్యాంకు ఆఫ్ యిండియా గ్యారంటీగల షెడ్యూల్ బ్యాంకు యొక్క డిపాజిట్ అట్ కాల్ రశీదును టెండరులో జతపరచి పంపవలెను. షరతులు మరియు టెండరు ఫారములు పై ఆఫీసునుండి అన్ని పని రోజులలో సా. 5 గంటలవరకు సెట్టు బకటికి రు. 5/- (అయిదు రూపాయలు మాత్రం— తిరిగి యివ్వబడదు) వంతున తేది 31—12—70 వరకు చెల్లించి పొందవచ్చును.

పైన తెలిపిన విధంగా ధరావతు చెల్లించని కంట్రాక్టర్లయొక్క టెండర్లు నిరాకరించబడును.

సాధారణ భీమా జాతీయం

సూత్రప్రాయంగా ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిశంబరు 17: సాధారణభీమాను జాతీయం చేయాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిశ్చయించిందనీ, ఈ నిర్ణయం అమలుకు వ్యవధినిగాని, తేదీనిగాని నిశ్చయించే వీలులేదనీ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ వెల్లడించారు.

నిన్న ఆర్థికశాఖ పార్లమెంటరీ సంప్రదింపుల సంఘ సమావేశంలో శ్రీ చవాన్ మాట్లాడుతూ ఈ విషయాన్ని పరిశీలించడానికి ఒక సంఘాన్ని వేయవలసిన అవసరం లేదన్నారు.

సాధారణ భీమాను జాతీయం చేయడంలో గల చిక్కుల దృష్ట్యా ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ ఎస్. ఎస్. కొఠారి సూచించారు. ఈ భీమాను జాతీయం చేయాలని తీసుకొన్నట్లయితే వెంటనే అమలుచేయాలని శ్రీ మోహన్ ధారియా కోరారు.

శ్రీ భూపేష్‌గుప్తాకు శ్రీ చవాన్ జవాబిస్తూ ఇలాంటి విషయాలను అమలు చేసే సమయాన్ని ప్రభుత్వమే నిశ్చయించవలసి ఉన్నదన్నారు.

రాబడిపన్నుపై సర్చార్జి రద్దు తిరస్కృతి

రాబడిపన్నుపై సర్చార్జిని రద్దు చేయడం గాని, రాబడి పన్నులో విలీనం చేయడంగాని చేయాలనిగాని సభ్యులు చేసిన సూచనలను ఆర్థికశాఖ తిరస్కరించింది.

జనసంఘ్‌సభ్యుడు శ్రీ ఎస్.ఎస్.కొఠారిచేసిన ఈ సూచనను శ్రీ ఎ. డి. మణి(ఇం), ఎన్. కె. పి. సాల్వే, ఎన్. డి. సాంఘీ (కొత్త కాం) సహా మరి కొందరు సభ్యులు బలపరచారు.

రెవెన్యూ, బరువుల శాఖా మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా జవాబిస్తూ, వ్యాపార సంస్థలు కాని వారిపై విధించే రాబడి పన్నులో సదవకాశాన్ని సర్దుబాటుగా 1966 ఆర్థిక చట్టం ప్రకారం విధిస్తున్నారనీ, ఇలాంటి సర్చార్జిని విధించి కేంద్రం ఆదాయం పొందవన్నదని రాజ్యాంగంలో ఉన్నదనీ, ఈ మొత్తంలో ఇతర రాష్ట్రాలకు వాటా ఉండదనీ చెప్పారు.

సర్చార్జిని రాబడి పన్నులో విలీనం చేస్తే, ఆ మొత్తం అంతటినీ రాష్ట్రాలకు వాటా ఉంటుందనీ, దీనివి సదవ ఆర్థిక సంఘం సిఫారుసులను బట్టి పంపవలసి ఉంటుందనీ చెప్పారు.

దక్షిణ కొరియా నౌక మునక 294 మంది మృతి

సియోల్, జపన్, డిసెంబరు 17: దక్షిణ కొరియాకు చెందిన ఒక నౌక తుర్పు సా సముద్రంలో మొన్న ఉదయం మునిగి పోయింది. ఇంజన్ చెడిపోయిన పలితంగా ఈ దుర్ఘటన జరిగింది.

ఈ నౌకలో ప్రయాణీకులు, నౌకా సిబ్బంది మొత్తం 306 మంది వున్నారు. వీరిలో 12 మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారు.

దక్షిణ కొరియా, జపన్, అమెరికాలకు చెందిన నౌకలు, విమానాలు తీవ్రంగా గాలించాయి కాని ఫలితం దక్కలేదు.



మా మిత్రులకు మా కొత్త విడుదలకాంక్షల రాజస్థాన్ ఫేట్ లాటరీ టికెట్స్ రూపంలోనే వుండాలి మొదటి బహుమతి రు పదిలక్షలు డ్రా తేది: 1—1—71 టిక్కెట్ రు. 1/-

రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది : 16—12—70
రు.5000 పైజు నెం. సి. 107652
రు. 500 పైజు పొందిన నెంబర్లు (7)
డి. 787700 పి. 973254
ఎ. 879467 డి. 344401
డి. 576689 ఇ. 496400
ఎ. 808862

పై నెంబర్లు ఇతర సీరీస్‌పందున్న ఒకటికి రు. 50 వంతున 56 కన్సోలేషన్ ప్రైజులు.

డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

తేదీ పొడిగించడమైనది

ఆంధ్రప్రదేశ్ స్టేట్ అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లి॥

హైదరాబాద్ వారివద్ద స్టాక్టరు ఎస్టేట్‌మెంట్‌కొరకు రజిష్టరుచేయించుకున్న దరఖాస్తుదారులనుండిఅడ్వాన్స్‌డిపాజిట్ రు1000/-బు తీసుకొనుతేదీని31-12-70 వరకు పొడిగించడమైనది. దరఖాస్తుదారులు అడ్వాన్సు డిపాజిట్ 31—12—70తో నాటికి చెల్లించనియెడల, వారి పేర్లు మా రిజిస్టర్లనుండి తీసివేయబడును.

— మేనేజింగ్ డైరెక్టర్

ఆరోపణలు చేసేముందు ఎమ్.పి.లు అనుసరించవలసిన పద్ధతి

లోక్‌సభలో సభాపతి రూలింగుపై గందరగోళం : తమ హక్కులను నిరాకరించడమేనని సభ్యుల నిరసన

న్యూఢిల్లీ, డిశంబరు 17

ప్రభుత్వ అధికారులపైన, ప్రైవేట్ వ్యక్తులపైన సభలో కించపరచే ప్రకటనలనుగాని, ఆరోపణలుగాని చేయడానికి సంబంధించిన పద్ధతిపై నేడు లోక్‌సభలో సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ రూలింగు ఇచ్చినప్పుడు పెద్దయెత్తున గందరగోళం ఏర్పడింది.

సభాపతి తన రూలింగును పూర్తిగా చదవకముందే పెక్కుమంది ప్రతిపక్ష సభ్యులు ఒక్కసారిగా లేచి సభాపతి రూలింగు తమ హక్కులకు అవరోధం కలిగించేదిగా ఉన్నదని తీవ్ర నిరసన తెలియజేశారు.

సభ్యుల ప్రశాంతంగా వుండాలని సభాపతి ఎన్నిసారులు విజ్ఞప్తి చేసినప్పటికీ, అమలులో ఉన్న సభా నిబంధనలను, పద్ధతులను తాము పునరుద్ఘాటించడం మాత్రమే చేశానని చెప్పినప్పటికీ పెక్కుమంది సభ్యులు కేకలు వేయడం మానలేదు.

సభ్యులు నిలబడి, పెద్దగా మాట్లాడటం కొనసాగిస్తుండగా సభాపతి తర్వాతి అంశాన్ని చేపట్టారు. పరిశీర్థి సేవకుడి భోజన విరామ సమయం రాగా సభ వాయిదా పడింది.

శ్రీ ఎ.బి. వాజపాయ్ (జనసంఘం) మాట్లాడుతూ సభాపతి రూలింగు ఇవ్వడానికి ముందు ప్రతిపక్ష నాయకులను సంప్రదించి ఉండాలని చెప్పారు.

సభాపతి రూలింగువల్ల ఏర్పడిన పరిస్థితిపై చర్చించడానికి ప్రభుత్వ, ప్రతిపక్ష నాయకులలో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ ఎస్. ఎస్. ద్వివేది (పి. ఎస్. పి.) సూచించారు.

శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ ఎస్.కుంరు సభాపతి తీర్పునకు అభ్యంతరం చెప్పగా సభాపతి శ్రీ ధిల్లాన్ సమాధానమిస్తూ సభ్యుల హక్కులు తగ్గించబడలేదనీ, ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనలే తాను పునరుద్ఘాటించానని చెప్పారు.

అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు, ఇతరులు చేసే సూచనలను తాను పరిశీలించగలనని, ఆ సూచనలను నిబంధనల సంఘానికి నివేదించడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తెలిపారు.

శ్రీ కుంరు మాట్లాడుతూ సభాపతి మొదట తన రూలింగులో ఈ విషయాన్ని చెప్పలేదని, సభాపతి ప్రకటించిన మర్మత అన్ని రకాల ఆరోపణలకు వర్తిస్తుందా లేక, కించపరచే స్వభావం గల ఆరోపణలకే వర్తిస్తుందా అని ప్రశ్నించారు.

శ్రీ మొరార్జీదేశాయ్ కుమారుడిపై ఇటీవల శ్రీ శశిభూషన్ (కొత్త కాంగ్రెసు) చేసిన ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని ఇక నుంచి ఆరోపణలు చేయడంలో ఈ క్రింది పద్ధతి అనుసరించాలని సభాపతి తన రూలింగులో పేర్కొన్నారు.

1. సభ్యుడు తాను ఆరోపణలు చేయదలచిన వ్యక్తి పేరును, తన ఆరోపణలకు తగిన ఆధారాలను ముందుగా అందుకు సంబంధించిన మంత్రికి తెలియపరచాలి.ఆరోపణలు చేయదలచినట్లు సభ్యుడు ముందుగా సభాపతికి నోటీసు పంపాలి. లేని పక్షంలో సభ్యునికి అనుమతి లభించదు.

2. పై పద్ధతిని అనుసరించకుండా ఏ సభ్యుడయినా ఆరోపణలు చేస్తే, వాటిని రికార్డులో చేర్చరు.

3. ప్రభుత్వ అధికారులపై ఆరోపణలు చేయబడితే, దానికి సంబంధించిన మంత్రి సభలో ఒక ప్రకటన చేయవచ్చును. ప్రకటన చేయడం, చేయకపోవడం మంత్రి ఇష్టం యిష్టాలపై ఆధారపడి ఉంటుంది.

4. సభ్యుడు చేసిన ఆరోపణలకు మద్దతుగా ఇతరులు ఎవరైనా సాక్ష్యం ఇచ్చినట్లయితే, ఆ సాక్ష్యాన్నికూడా ఆరోపణలతో జతపరచి వాటిని సభాపతి, ప్రభుత్వానికి లేదా దరఖాస్తుల సంఘానికి పంపి దర్యాప్తు జరిపించి నివేదిక పొందవలసి ఉంటుంది.

సభాపతి మాట్లాడుతూ ఇలా చెప్పారు : గత నవంబరు 26వ తేదీన శ్రీ శశిభూషన్ సభలో కొన్ని ఆరోపణలు చేశారు. వీటిపై రు నెల 11వ తేదీన శ్రీ మొరార్జీ దేశాయ్, శ్రీ శశిభూషన్‌లు మళ్లీ ప్రకటనలు చేశారు. అప్పుడు ప్రయివేట్ వ్యక్తులపైనగాని, లేక ప్రభుత్వాధికారులపైనగాని ఆరోపణలు చేయడంలో ఒక పద్ధతి అనుసరించాలని నేను చెప్పాను.

రాజ్యాంగంలోని 105వ అధికరణం సభలో మాట్లాడడానికి సభ్యులకు స్వాతంత్ర్యం యిచ్చింది. వారు ఏమి చెప్పినాక్రిమినల్ చర్యలు తీసుకొనడానికి వీలులేదు.

కాని సభ్యులకు గల ఈ స్వేచ్ఛ రాజ్యాంగంలోని ఇతర నిబంధనలకు, ఆంశాలకు, సభ నిబంధనలకు లోబడి ఉన్నది. సభ్యులు తమకు గల స్వేచ్ఛను కించపరిస్తే ఆ రోగాని సభవారే అదుపు చేయవలసి ఉన్నది

మంత్రి శ్రీ భగవంతరావు

హైదరాబాద్, డిసెంబరు 17: చేనేత మంత్రి శ్రీ భగవంతరావు 16 న విజయవాడకు బయలుదేరి వెళ్లారు. నేడు రేపల్లె వెడతారు. తెనాలిలో జిఎం. జె. మహిళా కళాశాల దినోత్సవాలకు అధ్యక్షత వహిస్తారు. డిసెంబరు 21 న హైదరాబాద్‌కు తిరిగి వస్తారు.

హైదరాబాద్, డిసెంబరు 17: ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు డిసెంబరు 20 న జహీరాబాద్ వెడతారు. చక్కెర ఫ్యాక్టరీశంకుస్థాపనసభకు అధ్యక్షత వహిస్తారు. ఆ సాయంత్రం రాజధానికి తిరిగివస్తారు.

శాసనమండలి ఉపాధ్యక్షుడుగా షా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17: శ్రీ సయ్యద్‌మొహిస్సర్‌షా శాసన మండలి ఉపాధ్యక్షులుగా నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ షా పేరును ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కర రెడ్డి ప్రతిపాదించారు. మంత్రి శ్రీ తోట రామస్వామి బలపరచారు. పోటీ లేనందువల్ల వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శాసన మండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ప్రకటించారు.

సభా నాయకులు, పంచాయితీ రాజ్యశాఖ మంత్రి శ్రీ తోటరామస్వామి మాట్లాడుతూ శ్రీ షా ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎన్నికైనారనీ, ఆయన విద్యావంతులు, అల్పసంఖ్యాక వర్గానికి చెందినవారు అని, సమర్థంగా పదవిని నిర్వహించగలరని, అంటూ శ్రీ షాను అభినందించారు.

శ్రీ షాను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అభినందిస్తూ, ఉపాధ్యక్షపదవి స్త్రీకరించవలసిందా తాము కోరినప్పటికీ, ఆయన పద్దు పద్దు అని అన్నారనీ, తుదకు తమ మాటను పాటించి అంగీకరించారనీ, అల్పసంఖ్యాకవర్గానికి చెందినవారు ఉపాధ్యక్షులుగా రావడం అపూర్వమైన విషయమనీ, వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

శ్రీయుతులు పి. రాజగోపాల్‌నాయుడు వి. రామారావు, కె. వి. కృష్ణారావు, ఎన్. టి. పి.వి. కూర్మాచార్యులు, రంజారెడ్డి, గుంటూరు బాపయ్య, సింగరాజు, రామకృష్ణయ్య,డాక్టర్ దేవరాజు, శ్రీమతి రాజపాటిదేవి, ఉపాధ్యక్షులను అభినందిస్తూ ప్రసంగించారు.

సభ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి,ఉపాధ్యక్షునికి శుభాకాంక్షలు తెలుపుతూ, పద్దన్న వారికి ఉపాధ్యక్షపదవి వచ్చిందని, ముఖ్యమంత్రి చెప్పిన మాటను సభ్యులు గుర్తించి వుంటారనీ ఈ ప్రజాస్వామ్యప్రవృత్తిని సభ్యులు పెంచుకోవాలి అయిన భావం వుంటుందని అన్నప్పుడు సభ్యులు నవ్వారు.

ఉపాధ్యక్షుడు శ్రీ షా, సభ్యుల ప్రశంసలకు కృతజ్ఞత తెలుపుతూ ఉచిత రీతిని ప్రత్యుత్తరమిచ్చారు.

శుక్రగ్రహం నుంచి కొత్త సమాచారం

వీనస్-7 ఉపగ్రహంచే ప్రసారం

మాస్కో, డిశంబరు 17 : శుక్రగ్రహం నుంచి వీనస్—7 పరికొంత కొత్త సమాచారాన్ని భూమికి పంపినదని సోవియెట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

వీనస్—7 నుంచి విడిపోయి పరలోక నౌక మొన్న శుక్రగ్రహ వాతావరణంలోకి ప్రవేశించింది, ఈ కార్యక్రమం అమలుకు ప్రకారంకంటే 14 సెకనులు ఆలస్యంగా జరిగినదని, టాస్ తెలిపింది.

వీనస్—7 భూమినుంచి బయలుదేరి నాలుగు మాసాలపాటు 32 కోట్ల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి శుక్రగ్రహాన్ని సమీపించింది.

వీనస్—7 నుంచి విడిపోయి శుక్రగ్రహంపై దిగే నౌక భూమిపై గల కంట్రోల్ కేంద్రానికి 35 నిముషాలపాటు సమాచారం పంపింది. ఈ నౌకనుంచి సమాచారం నాలుగు నిముషాల వ్యవధిలో భూమిపై గల కంట్రోల్ కేంద్రానికి చేరింది.

కొత్త సమాచారం వివరాలను టాస్ వెల్లడించలేదు.

వీనస్—7 నుంచి విడిపోయిన నౌక శుక్రగ్రహం ఉపరితలంపై దిగినదీ లేనిదీ టాస్ తెలియజేయలేదు.

శుక్రగ్రహ వాతావరణంలో ఉండే అత్యధిక వేడిమికి తట్టుకొనెందుకు వీనస్—7 నుంచి విడిపోయిన నౌక పై వీనస్ 8 డిగ్రీలకు చల్లబరచబడింది. ఈ నౌక సంపీడనమూలాన్నైన సమాచారాన్ని సోవియెట్ శాస్త్రజ్ఞులు పరిశీలిస్తున్నారు.

70-71 వార్షిక ప్రణాళిక పై రాష్ట్ర ముఖ్యమంత్రులతో చర్చలు

ఈ 28 నుండి ప్రణాళికా సంఘం నిర్వహణ: రాష్ట్రాలకు ఎక్కువ నిధులకు అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబరు 17:

నాలవ పంచవర్ష ప్రణాళికలోని మూడవ సంవత్సరం 1971-72 కు రాష్ట్రాల వార్షిక ప్రణాళికల గురించి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో డిసెంబర్ 28 నుండి ప్రణాళికా సంఘం వరుసగా చర్చలు జరుపుతుంది.

1971—72 వార్షిక ప్రణాళిక స్వరూపం గురించి ప్రణాళికా సంఘం అప్పుడే కేంద్ర మంత్రిత్వ శాఖలతోను, రాష్ట్ర ప్రభుత్వాలతోనూ చర్చలు ప్రారంభించింది.

ప్రభుత్వ రంగం మొత్తం పెట్టుబడులు 15902 కోట్లలో 20 శాతం అనగా 3200 కోట్లకు తక్కువ లేకుండా 1971—72 వార్షిక ప్రణాళిక వుండాలనే భావంతో యీ చర్చలు జరుగుతున్నట్లు ప్రణాళికా సంఘంవర్గాలవలన తెలుస్తున్నది.

1969—70, 1970—71 సంవత్సరాలలో అమలు జరిగిన మొదటి రెండు వార్షిక ప్రణాళికలకు ప్రభుత్వ రంగంలోని మొత్తం పెట్టుబడులలో వరుసగా 14.3, 17.7 శాతం మొత్తాలను ఖర్చు చేశారు.

నాల్గవ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలో రాష్ట్రాలకు కేంద్రం చేసిన సహాయం 615, 635 కోట్ల రూపాయలు కాగా, 1971—72లో యీ మొత్తం 700 కోట్లుగా వుంటుందని భావిస్తున్నారు.

రాష్ట్రాల పరిస్థితికి సంబంధించినంత వరకు అదనపు నిధులను సమీకరణ కొంత తగ్గుముఖం పట్టినట్లు కనిపించినా, కేంద్రం నుండి లభించే అదనపు సహాయం ఆసరాగా మొత్తం మీద రాష్ట్రాలన్నీ యితోధిక కృషితో పెద్ద వార్షిక ప్రణాళికలనే అమలు జరుపగలవని ప్రణాళికా సంఘం భావిస్తున్నది.

కేంద్రం పరిస్థితి

కేంద్రానికి సంబంధించినంతవరకు ఉద్యోగులకు తాత్కాలిక సహాయం పంజూరు వలన ప్రణాళికా కాలంలో 400 కోట్ల రూపాయలు ఖర్చుఅయినట్లు కేంద్ర ఆర్థిక శాఖవర్గాలవారు చెబుతున్నారు. 1971 సంవత్సరం ఫిబ్రవరిలో బడ్జెటు సమర్పించిన తరువాతగాని మూడవ వేతన సంఘం సిఫార్సుల ప్రభావంవెల్లడి కాదు.

ప్రస్తుత సంవత్సరం ప్రణాళికను మించి 1970—71 వార్షిక ప్రణాళిక పెద్దదిగా వుండరాదని ప్రణాళికా సంఘానికి కేంద్ర ఆర్థిక శాఖ సూచించిందట. అయితే నాల్గవ ప్రణాళిక మూడవ సంవత్సరంలోనైనా మొత్తం ప్రభుత్వరంగం పెట్టుబడిలో అయిదు వంతుమేరకు వార్షిక ప్రణాళికవుండాలని ప్రణాళికా సంఘం గట్టిగా భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం తగినంత హెచ్చుగా సరుల సమీకరణకు, అందులోను 1971-72 బడ్జెట్టుద్వారా అదనపు పన్నుల ద్వారా సేకరణకు కృషి చేయవలసి వుంటుందని ఇప్పటి పరిస్థితులవలబట్టి తెలుస్తున్నది.

—:o:—

హిందీభాషేతర ప్రాంతాల హిందీ రచయితల సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17 : అఖిల భారత హిందీభాషేతర ప్రాంతాల హిందీ రచయితల ప్రథమ మహాసభలు ఈనెల 27, 28, 29 తేదీలలో ఇక్కడ జరపడానికి ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి.

గాంధిభవన్‌లో జరిగే ఈ సమావేశానికి మధ్య ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రసిద్ధి హిందీ కావ్యం కృష్ణాయాన్ కావ్య రచయిత శ్రీ ద్వారకా ప్రసాద్‌మిశ్రా అధ్యక్షతవహిస్తారు. కేంద్ర సారి విమానయాన శాఖ మంత్రి డాక్టర్ కరన్‌సింగ్ మహాసభను ప్రారంభిస్తారు.

సుప్రసిద్ధ హిందీ కవులు శ్రీ దినకర్, నాగార్జున్, శ్రీ మేంద్రనుమన్, కేంద్ర హిందీ శాఖ డైరెక్టరు డాక్టరు గోపాలశర్మ మొదలైనవారు ఈ సభలలో పాల్గొంటారు. దేశం నలుమూలల నందమందిపై గా హిందీ భాషేతర ప్రాంతలలోని హిందీ రచయితలు ఈ మహాసభలకు హాజరు అవుతారు.

కళా ప్రపూర్ణ శ్రీ విశ్వనాథసత్యనారాయణ వ్రాసిన వేయిపడగలు నవలను హిందీ భాషలోకి అనువదించిన ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును ఈ మహాసభల సందర్భంలో సన్మానిస్తారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రత్యేకం)

హైదరాబాద్, డిసెంబర్ 17: ప్రభుత్వ వాణిజ్య సంస్థ పని చేస్తున్న తీరుపట్ల ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు పూర్తి ఆసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు పర్తకం విషయములో ఐ. ఎన్. టి. డి. గుత్తాధిపత్యం గురించి ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి బదులు చెబుతూ, ప్రభుత్వ వాణిజ్యసంస్థను ముఖ్యమంత్రి తీవ్రంగా సమర్థించారు.

గుంటూరులో నిలవుండిపోయిన పొగాకు కొనుగోలుకు సంబంధించినంత వరకు వాణిజ్య సంస్థ తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడం లేదని, ముఖ్యమంత్రి అన్నారు. ఇది రాష్ట్రప్రభుత్వానికి తలనొప్పిగా పరిణమించిందని ఆయన వ్యాఖ్యానించారు.

పొగాకు కొనుగోలు చేస్తానని ప్రతి సంవత్సరం ప్రభుత్వ వాణిజ్య సంస్థ చెబుతూ వున్నదనీ, నిజానికి తన వాగ్దానాన్ని ఎన్నడూ నెరవేర్చలేదనీ, ముఖ్యమంత్రి అన్నారు. దీని ఫలితంగా రైతులు పెక్కు యిబ్బందులకు గురి అవుతున్నారన్నారు.

గడచిన పది సంవత్సరాలలో కలిగిన ఈ అనుభవం కారణంగా ఐ. ఎన్. టి. డి. ని నిరుత్సాహ పర్చే ఉద్యమం లేక పోయిందనీ, ఆయన చెప్పారు. ఐ. ఎన్. టి. డి. సంస్థ గుంటూరు జిల్లాలో 80 నుంచి 90 శాతం పొగాకు కొనుగోలు చేస్తున్నదనీ, కైతలు కిది ఎంతో ఉపకారిగా ఉన్నదని ఆయన అన్నారు. గుంటూరు అర్థిక వ్యవస్థ ఈ కంపెనీపై ఆధారపడి వున్నదని, చెబుతూ, ఐ. ఎన్. టి. డి. మూతపడితే పొగాకు పర్తకమే అంతమైపోతుందని ఆయన హెచ్చరించారు.

పొగాకు పర్తకంలో ఆ కంపెనీగుత్తాధిపత్యం విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, దానిని అణచివేయడానికి చర్య గైకొనవచ్చునని దానికి తాము ప్రతికూలురం కాకపోయినా అందులోకి వెళ్లడానికి తాము సిద్ధంగా లేమని ముఖ్యమంత్రి తెలిపారు.

—:o:—

బెంగాల్ నాయకులకు పోలీసు రక్షణ

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిశంబరు 17: పశ్చిమ బెంగాల్‌లో కొందరు పార్లమెంటు సభ్యులు సహా కొన్ని రాజకీయ పార్టీల నాయకులకు పోలీసు రక్షణ యిస్తున్నట్లు నేడు రాజ్యసభలో దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ చెప్పారు.

శ్రీ కె. చంద్రశేఖర్ (కొత్త కాం) ప్రశ్నకు శ్రీ పంత్ జవాబిస్తూ యీ రక్షణ ఏర్పాట్లు గల నాయకులలో మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు మార్క్సిస్టు నాయకుడు శ్రీ ప్రమోద్‌దాస్‌గుప్తా, మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, రాజ్యసభ సభ్యుడు శ్రీ బిజెన్‌రాయ్ (కొత్త కాం) ఉన్నారన్నారు.

పోలీసు రక్షణ కోరిన బెంగాల్ పార్లమెంటు సభ్యులలో తమకు శ్రీ బిజెన్‌రాయ్ పేరు మాత్రం గుర్తున్నదనీ, మరికొందరు సభ్యులున్నారనీ మంత్రి చెప్పారు.

కిసాన్ గ్రోరెపాటి విగ్రహం

ఘంటశాలలో ఏర్పాటుకు నిర్ణయం

ఘంటశాల, డిసెంబరు 17: గ్రామ స్వతంత్ర పార్టీ కార్యాలయంలో శ్రీ గొర్రెపాటి చంద్రశేఖరరావు అధ్యక్షతన గ్రామ ప్రముఖులు సమావేశమై గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారి కాల ధర్మానికి చింతిస్తూ, వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు.

గ్రామంలో శ్రీ వెంకట సుబ్బయ్య విగ్రహ ప్రతిష్ఠాపనకు తగు ఏర్పాట్లు చేయాలని తీర్మానించుకున్నారు.

విజయవాడలో సంతాపం

విజయవాడ, 8వ మండలకాంగ్రెస్‌సంఘం కార్యాలయంలో కవ్వింపులర్ మహమ్మద్ యూసఫ్‌సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ వెంకట సుబ్బయ్యగారి మరణానికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు. శ్రీయుతులు చివుకుల రామలింగశాస్త్రి, వి. ఎల్. నారాయణశాస్త్రి ఎ. కె. అన్నారి, కె.రామకోటయ్య, జి. గోపాలరావుగార్లు ప్రసంగించారు.

తెలంగాణా వాదం హాస్యాస్పదం

(ఇవ పేజీ తరువాయి)

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా యివ్వాలన్నది మీ పార్టీ వాదమేగదా అని సభ

విమానదళ పైలట్ల విధులకు స్వస్తి

రాజీనామాల ప్రభావం

2 రోజులకు ఏర్పాటు

బొంబాయి, డిసెంబరు 17: ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది నిన్నటి నుంచి 48 గంటల కాలంపాటు విమానదళ పైలట్‌లను విమానయానాలను కొనసాగించ వలసిందిగా ఉపయోగించుకుంటూ ఉండటానికి నిరాకరించారు. ఈ విధంగా చేయనున్నామని న్యూఢిల్లీ కార్మిక విభాగ అధికారులకు సూచించారు. ఈ విధంగా చేయనున్నామని న్యూఢిల్లీ కార్మిక విభాగ అధికారులకు సూచించారు. ఇందుకు విమానయాన సంస్థను కోరారు. ఇందుకు బదులుగా ఆ ఉద్యోగం నుంచి సమ్మెచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొనే సిబ్బందిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. సమ్మెలో పాల్గొనే సిబ్బందిని తొలగించాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇదిలా ఉండగా

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. పంచమి

1970 సం. డిసెంబరు 18 శుక్రవారం శుక్ర : బ. పంచమి : ఉ. 7.59, నుం : తె. 6.21, వర్జ్యం : సా. 4.51 మొదలు 6.39 వరకు.

1970 సం. డిసెంబరు 19 శనివారం శని : బ. షష్ఠి : ఉ. 10 36, పుబ్బ : పూర్తి, వర్జ్యం : వ. 3. 3 మొదలు 5.11 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని మొనరించిన
నరవర యీప్రియమున తవ మనంబునకుం దా
నొరులకు నవి పేయుకనిరే
నరాయణము నరమ ధర్మ నధనుల కెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. మార్గశిర బ. పంచమి
శుక్రవారం

ఐ. డి. ఎ. సహాయం

—:o:—

ఆంధ్రప్రదేశ్ లో మైనర్ ఇరిగేషన్, భూమి నదు ను చేయడం, వ్యవసాయ యాంత్రీకరణం మొదలైన కార్యక్రమాల నిర్వహణకు అంతర్జాతీయ అభివృద్ధి అసోసియేషన్ ఐ.డి.ఎ. సహాయం ప్రకటించింది. ఈ సహాయంలో కొంత మధ్యమ కాలవరపతిక్రింద, కొంత దీర్ఘకాలిక వరపతిక్రింద లభిస్తుంది. ఈ కార్యక్రమాలలో బావుల త్రవ్వకం, పాతబావుల మరమ్మత్తు గొట్టపుబావుల నిర్మాణం మొదలైన వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదకారులు కాగల అంశాలు ఉన్నాయి. దాదాపు 1500 ట్రాక్టర్లు కొనుగోలు చేసుకోవేందుకు వీల్లు ఉన్నాయి.

పూర్వం ఈ సంస్థ ఇటువంటి సహాయాన్ని గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలో వ్యవసాయ వరపతి కార్యక్రమాలకు చేకూర్చింది ఇప్పుడు ఈ సహాయం గూడా అటువంటిదే.

ఈ లభించే మొత్తం పై రకం కార్యక్రమాల అమలుకుగాను, రైతులకు వరపతిక్రింద లభ్యం చేయబడుతుంది. ఇది సంస్థాగత సహాయంగా కొనసాగుతుంది. ఈ పేర్కొనబడిన కార్యక్రమాలేగాక, రాష్ట్ర భూగర్భ జలాన్వేషణ మండలి కి సహాయదార్లు సహాయాన్ని కూడా ఎమ కూర్చడం జరుగుతుంది. ఈ కార్యక్రమం క్రింద వేయబడే బావులకు ఎలెక్ట్రిక్ ఇంజన్లు, అయిల్ ఇంజన్లు కొనుక్కోవేందుకు కూడా సహాయం జరుగుతుంది. ఇట్లా ఈ కార్యక్రమం అమలు జరిగితే తిక్కిన పంటల సంగతేఎటావున్నా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి సాలుకు దాదాపు లక్ష టన్నుల చొప్పున పెరుగుతుందని అంచనా.

ముఖ్యంగా ఈ సహాయం క్రింద పేర్కొనబడిన చాలా కార్యక్రమాలు రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో అమలు జరగవలసి ఉంటుంటివి కావడం ఇచ్చట గమనార్హం. 1350 గొట్టపుబావులు, 14 వేల త్రివ కివు బావులు ఈ కార్యక్రమంక్రింద నిర్మాణం కావలసి ఉంటుంది. 5 వేల పాతబావులు మరమ్మత్తు కావలసి ఉంటుంది రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలలో వెరుపుల క్రింద వ్యవసాయం అధికం గనుక, వాని మరమ్మత్తులకు గూడా ఇటువంటి సహాయాన్ని వినియోగించవలసి ఉంటుంది. అంతేగాక కొత్త చెరువుల గూడా త్రివ్వేయడం చెయ్యవచ్చు. రాయలసీమవంటి ప్రాంతాలలో చెరువులక్రింద వ్యవసాయం చిరకాలంగా ప్రశస్తి వహించిఉంది. స్థానికమైన చిన్న చిన్న నదులను ఈ కొత్త చెరువుల నిర్మాణం సందర్భంలో ఉపయోగించుకోవచ్చు.

ఇందుకు కారణం ఉంది. రాయలసీమ వంటి ప్రాంతాలలో భూగర్భ జలం ఎంతగా ఉన్నది తెలియదు. క్రిందటి సారి అనావృష్టి సందర్భంలో అనుభవంవల్ల ఆ ఉన్న భూగర్భ జలం అపారమైనదికాదని కొంతవరకు తేలింది కాబట్టి రాయలసీమ వంటి ప్రాంతాలలో ఉన్న నదులను జాగ్రత్తగా వినియోగంలోనికి తెస్తూ అప్రకారం గూడా నీరు అందని మెట్ట ప్రాంతాలకు, భూగర్భ జలం అంతగా లేని ప్రాంతాలకు, నీటి వసర్లు సుష్టుగా చేకూర్చాలి అంటే. పూర్వులు అనుసరించిన సంట చెరువుల పద్ధతిని గూడా ఇప్పుడు అవలంబించవలసి ఉంటుంది ఇటీవల ఇటీవల మెట్టప్రాంతి వ్యవసాయ పద్ధతులను గురించి శాస్త్ర పద్ధతిలో ఆలోచిస్తున్న వారుగూడా ఈ విధమైన అభిప్రాయాలకు వస్తూ ఉండటం ఈ సందర్భంలో గమనార్హం.

—:o:—

పోలెండ్‌లో అల్లరులు

లూటీలు:దహనకాండ

కొట్లాటులలో ఆరుగురి మృతి

వార్సా, డిశంబర్ 17 : పోలెండ్‌లో రేవు పట్టణమైన డాన్‌స్క్‌లో గత రెండు రోజులుగా జరిగిన కొట్లాటలలో ఆరుగురు మరణించారు. మరి పెక్కుమంది గాయపడ్డారు.

ఆహారపదార్థాల ధరలు పెరిగినందున అసంతృప్తి చెందిన ప్రజలు రేవులోని గిడ్డంగులపై దాడి చేశారని పోలీసులు జోక్యం చేసుకోగా, పోలీసులపై కూడా దాడి చేశారని, అప్పుడు పరిస్థితి అదుపులో పెట్టడానికి సైనిక దళాలు రంగంలోకి వచ్చినవని పోలిష్ వార్తాసంస్థ పి.ఎ.పి. ఒక ప్రకటనలో తెలియజేసింది.

దేశంలోని అనేక పారిశ్రామిక కేంద్రాలలో కార్మికులు సమ్మె చేస్తున్నారు.

గ్డాన్‌స్క్ పట్టణంలోని బాల్టిక్ గుమ్మల కార్మికులు కూడా సమ్మె సాగిస్తున్నారు. డాన్‌స్క్ పట్టణ వీధులలో గత రెండు రోజులలోను కొన్ని లూటీలు పెద్ద యెత్తున జరిగిన మని పోలిష్ వార్తాసంస్థ తెలియజేసింది.

డాన్‌స్క్ పట్టణంలో కొట్లాటలు, లూటీలు, గృహదహనాలు జరిగాయి. ఆహార ధాన్యాలు, వంటచెరకు ధరలు ఇళ్ల అద్దెలు బాగా పెరిగిపోయిన ఫలితంగా ఈ అల్లర్లు సంభవించాయి. పాత బస్తీలో గృహదహనాలు జరిపిన మూకలను చెదరగొట్టడానికి పోలీసు దళాలు వెళ్లినవి.

ప్రభుత్వ కార్యాలయాలలోనివారు ఆత్మరక్షణ కోసం ఆయుధాలు వినియోగించవచ్చునని ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది. ప్రభుత్వాధికారులపై దాడులు కొనసాగుతున్నందున ప్రభుత్వం పై విధంగా ఉత్తర్వులు జారీ చేసింది.

అనేక ప్రభుత్వ భవనాలు కోపోద్రిక్తులైన ప్రజలు నిప్పు పెట్టారు. అని కూలిపోవడమో, బాగా దెబ్బతినడమో జరిగింది. కార్లను, ట్రక్కులను, దుకాణాలను కూడా తగులబెట్టారు.

డినియా, డాన్‌స్క్, సోపోట్ పట్టణాలలో గత రెండు రోజులలోను అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లు, గృహదహనాల ఫలితంగా విశేషంగా ఆస్తినష్టం సంభవించినట్లు పేర్కొనబడింది.

3 పట్టణాలలో కర్ఫ్యూ

పోలెండ్‌లోని మూడు పట్టణాలలో అల్లర్లు, గృహదహనకాండ జరిగిన ఫలితంగా నిన్న సాయంత్రం ఆరు గంటల నుంచి, ఉదయం అయిదు గంటల వరకు కర్ఫ్యూ విధించారని రాయిటర్ వార్తాసంస్థ తెలియజేసింది.

పోలీసుదళాలు, డాన్‌స్క్ పట్టణంలో ప్రదర్శనలను చెదరగొట్టడానికి నీటి గోళాలను ఉపయోగించారని వార్సాలోని రాయిటర్ విలేఖరి పశ్చిమ జర్మనీకి సమాచారం పంపాడు.

సుమారు 500 మంది ప్రదర్శకులు పోలిష్ కమ్యూనిస్టు నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారని, ట్రామ్ పట్టాలపై బైఠాయించారని అతడు విలేఖరి తెలిపారు.

డాన్‌స్క్ షిప్‌యార్డులో వున్న ఒక పశ్చిమ జర్మనీ నౌక కెప్టెన్ బాన్‌లోవున్న రాయిటర్ విలేఖరితో మలో మాట్లాడుతూ, షిప్‌యార్డులో వున్న నౌకలన్నీ రేవువిడిచి పోవాలని అధికారులు ఉత్తర్వు చేసినట్లు తెలిపారు. షిప్‌యార్డులో ఇప్పుడు ఒక్క షిప్‌కూడా లేదని ఈ కెప్టెన్ తెలియ జేశారు.

కమ్యూనిస్టు పార్టీ భవనం, ఒక సహకార సంస్థ భవనం, రైల్వే స్టేషన్‌లు మంటలలో వున్నట్లు తెలియ వచ్చింది. ప్రదర్శకులు సైనిక పోలీసు శకటాలకు నిప్పుపెట్టారు.

పోలెండ్ రాజధాని వార్సాలో కూడా అల్లర్లు జరిగాయని, పరిస్థితి ఇప్పుడు అదుపులోనే వున్నదని తెలియ వచ్చింది.

డాన్‌స్క్ పట్టణంలో కూడా ప్రశాంతత నెలకొన్నది.

ధాన్యం అమ్మటంలో రైతులు

ఆహారకార్పొరేషన్‌కెప్రాధాన్యం

భారీ ఎత్తు కొనుగోలులో

కార్పొరేషన్ ఎదుర్కొంటున్న ఇబ్బందులు

విజయవాడ, డిసెంబరు 1 : రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్లకిస్తే దానికన్నా ఆహార కార్పొరేషన్‌కు అమ్మటానికి ఎక్కువ ఉత్సాహంగా ఉన్నారని కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి విన్నిక్కడ ప్రకటించారు.

ఈ అభిప్రాయంతో కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కూడా ఏకీభవించారు. కాని ఆహార కార్పొరేషన్‌లో తగినంతమందిని లేనందువల్ల యింత భారి ఎత్తున ధాన్యంకొనుగోలు నిర్వహణలో సరైన జాగ్రత్త జరుగుతుందని శ్రీ కోటేశ్వరరావు పేర్కొన్నారు.

ఈ రోజు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో జిల్లా కలెక్టరు ప్రసంగిస్తూ జిల్లాలో నిర్ణయించిన 64 కొనుగోలు కేంద్రాలలోను యిప్పటికి 50 కేంద్రాలు ఏర్పాటయినా యిన 58 వంది కొనుగోలు చేయబడ్డారని తెలియజేశారు.

ఈ గోష్ఠికి జిల్లా పరిషత్ అధ్యక్షులు కూడా హాజరైనారు.

ఇప్పటికి ఆహార కార్పొరేషన్‌వారిచే 5 వేల టన్నులకు మించి ధాన్యం కొనుగోలు అయిందని జిల్లా కలెక్టరు వివరం చేశారు. ఈ కొనుగోళ్లు ఎక్కువగా గిడ్డంగులదగ్గరే జరుగుతున్నాయి. ఈ నెల 13వ తేదీన 8 వేల టన్నులు 14వ తేదీన 15 వేల టన్నులు గిడ్డంగుల వద్ద కొనుగోలు జరిగిందన్నారు.

సహకార బియ్యం మిల్లుల వారు 20 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు సి యిప్పటికి 4 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేశారని జిల్లా కలెక్టరు పేర్కొన్నారు. ఈ మిల్లుల వారు యింకా ఎక్కువగా ధాన్యం కొనటానికి రైతులు ధాన్యం ఎక్కువగా తెస్తున్నారు కాని ధనాభావంవల్ల యింకా ఎక్కువగా కొనలేక పోతున్నారన్నారు. ఇప్పటికి ఒక్కొక్క మిల్లరుకు మార్కెటింగు సొసైటీ వారు 50 వేల రూపాయలు మాత్రమే యివ్వటం జరిగిందనీ అది చాలదని వారుగా ఆంధ్రప్రదేశ్ మార్కెటింగ్ సొసైటీల సమాఖ్య రాష్ట్రానికి 22 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అందువల్ల సహకార బియ్యం మిల్లులకు మరి కొంత ఆర్థిక సహాయం లభించగలదన్నారు.

ఇంత భారీ ఎత్తున ఆహార కార్పొరేషన్ యీ జిల్లాలో ధాన్యం కొనుగోలుచేయటం యిదే ప్రథమం. అందువల్ల వారు కొన్ని ముఖ్య సమస్యలను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తుంది. మొట్టమొదట వారు ఎదుర్కొంటున్న సమస్యగానే సంచుల కొరత. రాష్ట్రం మొత్తానికి ఆహార కార్పొరేషన్ వారు 15 లక్షల గోనె సంచులకు ఏర్పాట్లు చేసుకున్నారు. రైతులు ధాన్యాన్ని కుప్పలుగా పోసివిల్ల చేస్తారు. కాని ఆహార కార్పొరేషన్‌వారు బస్తాలలోనే నిల్వ చేస్తున్నారు. అందువల్ల గోనెలు త్వరగా మార్చిడి జరగటానికి వీలులేక పోతోంది.

ఆహార కార్పొరేషన్ కొనగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మరపట్టటం ఒకసమస్య అయిపోయింది. అంతేకాక గిడ్డంగులలో స్థలాభావం కూడా ఒక ప్రధాన సమస్యగా పరిణమించబోతుంది. ప్రస్తుతం గిడ్డంగులలో వేల టన్నుల ధాన్యం నిల్వ వుంది. సుమారు 3 వేల టన్నులధాన్యం నిల్వ చేయటానికి మాత్రమే అవకాశం వుంటుంది. రైతులు ప్రస్తుతం ప్రదర్శిస్తున్న ఉత్సాహం చూస్తే రోజూ వేలకు వేల టన్నుల కొనుగోలు చేయటానికి అవకాశం వుంది. కాని స్థలాభావం సమస్య ఎదురవుతోంది.

ఆహార కార్పొరేషన్ నియమించిన కొనుగోలు ఏజంట్లు అనుకున్నంత ఎక్కువగా కొనటానికి అవకాశం లేకపోతోంది. రవాణా భారీలు రైతులకు మైలుకు 2 పైసలుండే 3 పైసలకు పెంచివ్వటమండి ఏజంట్ల వద్దకు రైతుల విరిగినే ధాన్యం తెస్తున్నారు. కాని ఏజంట్లకు ఆహార కార్పొరేషన్‌వారు తగినన్నిభారీ గోనెసంచులు యిస్తున్నట్లు కనిపించదు. అందువల్ల తగినంతగా కొనుగోలు చేయటానికి అవకాశం కనిపించటం లేదు.

—:o:—

మధ్యంతర ఎన్నికలు

మైసూరు ముఖ్యమంత్రి

అభిప్రాయం

బెంగుళూరు, డిశంబరు 17: మధ్యంతర ఎన్నికల విషయమై ప్రధానమంత్రి పార్లమెంటులో ప్రకటన చేయబోవున్నది తన అభిప్రాయమని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ విన్నఇక్కడుమత్రికావిలేఖరులతో అన్నారు.

డిశంబరు 31 లోగా ప్రధానమంత్రి ఈ విషయమై ప్రకటన చేయనిచో, ఇక అసలు ఆమె ఆ ప్రకటన చేయబోదు. ఏమంటే మార్చిలో వోట్ ఆన్ అకౌంట్ తీసుకోవలసి వుంది.అని ఆయన అన్నారు.

బీహారే మంత్రి వర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం

18న శాసనసభ చర్చ

పాట్నా, డిసెంబరు 17 : కొత్త కాంగ్రెస్ నాయకత్వాన శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ ఆధిపత్యం క్రింద పది మాసాలుగా రాష్ట్రంలో పని చేస్తున్న మిశ్రమ మంత్రి వర్గం మొదటిసారిగా ఈ 18వ తేదీన శాసన సభలో విశ్వాస రాహిత్య తీర్మానం వచ్చుకు వస్తుంది.

శాసన సభ నిన్న భోజన విరామ సమయానంతరం తిరిగి సమావేశమైన తరువాత ఉప సభాపతి ఈ ప్రకటన చేశారు.

—:o:—

మహారాష్ట్ర-మైసూరు

సరిహద్దు వివాదం

మహారాష్ట్ర శాసనసభలు

విజ్ఞప్తి

నాగపూర్, డిసెంబరు 17 : 14 సంవత్సరాలుగా కొనసాగుతున్న మహారాష్ట్ర—మైసూరు సరిహద్దు వివాదాన్ని ఇక ఎంత మాత్రం జాప్యం చేయకుండా పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంటులోని అన్ని రాజకీయ పక్షాలను, సభ్యులను కోరుతూ మహారాష్ట్ర ఉభయ శాసన సభలు నిన్న ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించాయి.

—:o:—

ఆంధ్రసర్కిల్ పోస్టు

మాస్టర్ జనరల్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : తంతి, తపాలా ప్రాజెక్టుల జనరల్ మానేజర్ శ్రీ ఎస్. జి. కె. రెడ్డి నిన్న ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్‌గా శ్రీ కన్‌కర్ స్థానే పదవీ స్వీకారం చేశారు.

ఇంతకు పూర్వం శ్రీ రెడ్డి మద్రాసు, న్యూఢిల్లీలలో టెలిగ్రాఫ్ జనరల్ మానేజర్‌గా పని చేశారు. మైక్రోవేవ్, కో ఆక్సియల్ మార్గాల నిర్మాణంలో కూడా జనరల్ మానేజర్‌గా ఆయన పని చేశారు.

అజయ్ ముఖర్జీ

సభపై బాంబులు

కలకత్తా, డిసెంబర్ 17 : కలకత్తా నగర శివారులో తొల్లిగంజ ప్రాంతంలోని ఎస్. సి. సర్కార్ రోడ్డుపై దుండగులు కొందరు నిన్న రాత్రి బాంబులు విసరగా కనీసం 14 మంది గాయపడ్డారు. వారిలో నలుగురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. అక్కడ ఆ సమయంలో బంగ్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ ఒక బహిరంగ సభలో మాట్లాడుతున్నారు.

గాయపడి వారిలో 13 ఏళ్ల బాలిక కూడా ఒకామె ఉంది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు వారిలో నలుగురిని ఆసుపత్రిలో చేర్చుకుని, మిగతావారికి ప్రథమ చికిత్స చేసి పంపారు.

ఈ సంఘటన తర్వాత దుండగులు పారిపోయారు.

బంగ్లా కాంగ్రెస్ కార్యదర్శి, పౌర రక్షణ సంఘం అధ్యక్షుడు అయిన శ్రీ నిశీథ్ కుమార్ ధారా పత్రికల వారితో మాట్లాడుతూ మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీని నిందిస్తూ శ్రీ అజయ్ ముఖర్జీ ప్రసంగిస్తున్న సమయంలో దుండగులు బాంబులు విసరారని చెప్పారు.

ఈ సంఘటన అనంతరం సభ రెండు నిముషాలపైగా జరిగింది.

నాడియా జిల్లాలో నవద్వీప్‌వద్ద మార్క్సిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ జ్యోతిబాసు నిన్న ఒక సభలో మాట్లాడుతున్న సమయంలో కూడా బాంబులు రువ్వారు.. ఈ సందర్భంగా ఇద్దరిని అరెస్టు చేశారు.

నిరర్థకంతీసుకొన్న

పూరిబాధ్యత నాదే

రాజభరణాలదు సమస్యపై రాజ్యసభలో

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 17 : మహారాజ సంస్థానాధీశుల గుర్తింపును రద్దుచేస్తూ రాష్ట్రపతి ఉత్తర్వును జారీచేయించాలన్న నిర్ణయం తీసుకోవడంలో పూర్తి బాధ్యత తీసుకొనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాజ్యసభలో ప్రకటించారు.

అటార్నీ జనరల్‌మీదగాని,మరొకరిమీదగాని ఈ బాధ్యతను నెట్టివేసి తాను ప్రక్కకు తప్పుకోదలచుకోలేదని ఆమె అన్నారు.

అటార్నీ జనరల్ ప్రభుత్వానికి ,యిచ్చిన సలహా గురించి శ్రీ ఎ. డి. మణి అడిగినప్పుడు శ్రీమతి గాంధి పై విధంగా అన్నారు.

పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. జి గోరే మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును ప్రత్యేక పాక్కులలో కూడిన గత సమాజానికి ఈ నాడు మనం సృష్టించరలచుకున్న స్వేచ్ఛా సమాజానికి మధ్య సరిహద్దు లాంటిదిగా భావించాలని అన్నారు. ఆస్తి పాక్కు విషయంలోవున్న అనర్థాన్ని శాశ్వతంగా తొలగించాలని ఆయన కోరారు.

ఈ సందర్భంలో అవరోధం అన్నమాట వాడడం సబబుకాదని ప్రధాని అన్నారు. ప్రస్తుత సమస్య విషయంలో రాజ్యాంగం సుస్పష్టంగానే వున్నదని, రాజ్యాంగం ప్రకారమే మనం నడుచుకోవచ్చునని తాను భావిస్తున్నానని ఆమె చెప్పారు.

రాజ్యాంగస్థిరమయినది కాదని, రాజ్యాంగం ఇతర రాజ్యాలలో మార్చబడినవని, భారత్‌లో కూడ మార్చడంజరిగిందని, అవసరమయితే ఇప్పుడు కూడా మనం రాజ్యాంగాన్ని మార్చగలమని ప్రధాని తెలిపారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ విల్లాయ్ విల్లాలన్ మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించదలచిందా లేక ప్రజలమందుకు పోదలచిందా అని అడిగారు.

భారతదేశం పేరుగు తున్న శిశువును కలిగి వున్న గర్భిణీస్త్రీ వంటిదని, ప్రసవం బాధాకరంకానిదని ఆయన అన్నారు. "శస్త్రచికిత్స చేయడానికి;; ప్రభుత్వం సిద్ధంగా వున్నదా అని ఆయన అడిగారు.

తీర్పును సక్రమంగా పరిశీలించిన తర్వాత చర్యను తీసుకుంటామని సోయమంత్రి శ్రీ చిర్జా జవాబిచ్చారు.

వివిధ విషయాలపై ప్రభుత్వానికి ఎవరు సలహా ఇచ్చారని అడగడం సబబుకాదని శ్రీ ఎ. డి. మణికి ఆయన చెప్పారు.

జన సంఘం సభ్యుడు శ్రీ ఎల్. కె. అద్వానీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి దాఖలా అని అభివర్ణించారు. ప్రభుత్వంగాని, రాష్ట్రపతిగాని రాజ్యాంగానికి అతీతం కాదన్న సంగతి ఈ తీర్పు నిరూపించిందన్నారు.

పార్లమెంటును రద్దు చేయాలని ప్రధాని ఆలోచిస్తున్నట్లు వచారంలోవున్న వదంతుల గురించి ప్రస్తావిస్తూ మైనారిటీ ప్రభుత్వాధినేతకు లోక్‌సభను రద్దు చేయవలసిందిగా రాష్ట్రపతికి సలహా ఇచ్చే అధికారం లేదని చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజభరణాలు రద్దుచేయడం సమంజసమని అన్నారు. ప్రస్తుత సమస్య విషయంలో రాజ్యాంగం సుస్పష్టంగానే వున్నదని, రాజ్యాంగం ప్రకారమే మనం నడుచుకోవచ్చునని తాను భావిస్తున్నానని ఆమె చెప్పారు.

రాజ్యాంగస్థిరమయినది కాదని, రాజ్యాంగం ఇతర రాజ్యాలలో మార్చబడినవని, భారత్‌లో కూడ మార్చడంజరిగిందని, అవసరమయితే ఇప్పుడు కూడా మనం రాజ్యాంగాన్ని మార్చగలమని ప్రధాని తెలిపారు.

డి. ఎం. కె. సభ్యుడు శ్రీ విల్లాయ్ విల్లాలన్ మాట్లాడుతూ ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించదలచిందా లేక ప్రజలమందుకు పోదలచిందా అని అడిగారు.

భారతదేశం పేరుగు తున్న శిశువును కలిగి వున్న గర్భిణీస్త్రీ వంటిదని, ప్రసవం బాధాకరంకానిదని ఆయన అన్నారు. "శస్త్రచికిత్స చేయడానికి;; ప్రభుత్వం సిద్ధంగా వున్నదా అని ఆయన అడిగారు.

తీర్పును సక్రమంగా పరిశీలించిన తర్వాత చర్యను తీసుకుంటామని సోయమంత్రి శ్రీ చిర్జా జవాబిచ్చారు.

వివిధ విషయాలపై ప్రభుత్వానికి ఎవరు సలహా ఇచ్చారని అడగడం సబబుకాదని శ్రీ ఎ. డి. మణికి ఆయన చెప్పారు.

జన సంఘం సభ్యుడు శ్రీ ఎల్. కె. అద్వానీ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి దాఖలా అని అభివర్ణించారు. ప్రభుత్వంగాని, రాష్ట్రపతిగాని రాజ్యాంగానికి అతీతం కాదన్న సంగతి ఈ తీర్పు నిరూపించిందన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, డిశంబరు 17 : కామన్వెల్త్ దేశాల శాసన సభాపతులు, సభ్యుల్లో రెండవ మహాసభ డిశంబర్ 28 నుంచి జనవరి 1 వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది.

రాష్ట్రపతి ఈ మహాసభను ప్రారంభిస్తారు.

పశ్చిమబెంగాల్ పోలీసులకు

అపరిమితమైన అధికారాలు

రాజ్యసభలో భూపేష్‌గుప్తా ప్రభృతులవిమర్శ

న్యూఢిల్లీ, డిశంబరు 16 : పశ్చిమ బెంగాల్‌లో పోలీసులు అత్యాచారాలకు ఒడిగడుతున్నారని నిన్న రాజ్యసభలో పామువక్త ప్రతిపక్ష సభ్యులు, ఒక కొత్త కాంగ్రెసు సభ్యుడు ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ (హింసాచర్యల నిరోధం) చట్టాన్ని, పశ్చిమ బెంగాల్ ప్రజాభద్రత నిర్వహణ చట్టాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతి పరిశీలన కోరే రెండు తీర్మానాలపై రాజ్యసభలో నిన్న ఆసంధ్యారాగా చర్చ జరిగి ఎప్పుడు ఈ ఆరోపణలు వచ్చాయి.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీభూపేష్‌గుప్తా, ఫార్వర్డ్ బ్లాక్ సభ్యుడు శ్రీ చిత్తబసు తీర్మానాలను ప్రతిపాదిస్తూ పై రెండు చట్టాలు న్యాయ శాస్త్ర మూలాలకు విరుద్ధమని దమన నీతితో కూడుకొన్నవని అన్నారు.

అసమర్థమయిన పోలీసు యంత్రాంగానికి అపరిమితమయిన అధికారాలను ఇచ్చిన ఈ రెండు చట్టాల రాజకీయ పరిణామాల గురించి పరిశీలించవలసిందిగా ప్రధానమంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ బెంగాల్‌లోని ప్రస్తుత గవర్నరును వెనుకకు పిలిపించాలని శ్రీ ఆర్.ఎన్. మానర్ (సంస్థా కాంగ్రెస్) డాక్టర్ బి.ఎన్. ఆస్‌తానీ (స్వ) ప్రభృతులు కోరారు. గవర్నర్ పరిస్థితిని అదుపులో పెట్టలేక పోయినట్లయితే కేంద్రం పరుపుకోసం ప్రాకులాడరాదని శ్రీ ఎన్. ఎస్. భండారీ (జన) అన్నారు.

మార్క్సిస్టులు కమ్యూనిస్టులు పశ్చిమ బెంగాల్‌లో భయోత్పాతాన్ని సృష్టించే విధానాన్ని అనుసరిస్తున్నారని శ్రీ గుప్తా,శ్రీ బాసు ఆరోపించారు. గొట్టపుతుపాకీల రాజకీయాలతో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ తనకు తాముగా ఏకాకిఅయిపోయినదని ఆ పార్టీ నాయకులు శ్రీ జ్యోతిబాసు శ్రీ ప్రమోద్‌దాగుప్తాలు సి. ఆర్. పి. చేత పరిరక్షించబడుతున్నారని,మార్క్సిస్టుపార్టీ వారు ఆరోపించారు.

పోలీసుల అత్యాచారాలు జరిగాయన్న సంగతిని కొత్తకాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ డి. సి. ఘటర్జీ అంగీకరించారు పోలీసు అత్యాచారాలను గురించి కమ్యూనిస్టు సభ్యులు చేసిన ఆరోపణల గురించి కొత్తకాంగ్రెస్ సభ్యుడు శ్రీమోహన్ ధారియా ప్రస్తావిస్తూ అలాంటి కేసులను దర్యాప్తు సంఘానికి నివేదించారు.

శ్రీ చిత్తబసు ప్రస్తుతం అమలులో వున్న రెండు చట్టాలను విశదంగా వివరిస్తూ బ్రిటిష్ వారి పాలనలో కూడా పోలీసులకు ఇంత అపరిమిత మయిన అధికారాలను ఇవ్వడం జరగలేదన్నారు.

కన్పించినవారిని కాల్చివేయడానికి, సూర్యోదయం, సూర్యాస్తమయాల మధ్య ఏ ప్రాంతంపైనైనాదాడిచేయడానికితగిన చట్టాలు పోలీసులకు అధికారాలు ఇచ్చాయని ఒక సమావేశం అక్రమమయినదనినిద్దారణకుహెడ్ కానిస్టేబుల్ కూడాఉత్తర్వుచేయవచ్చునని ఆయనఅన్నారు.

బెంగాల్ పోలీసుల విచ్చలవిడిగా జరుపుతున్నారని, ఇటీవలే 50 మంది యువకులను హత్య చేశారని ఆయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లోని ప్రస్తుత పరిస్థితికి మార్క్సిస్టులు, నక్సలైట్లు ఇద్దరూ కారణమని, పోలీసులకు మేనిరోధక అధికారాలను తప్పకుండా ఇవ్వాలని శ్రీ మోహన్‌ధారియా కోరారు.

—:o:—

చైనాలో ఖండాంతర రాకెట్ ఉత్పత్తి సంగతి తెలియదు

రాజ్యసభలో జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబర్ 17 : రెండు వేల మైళ్ళ దూరం పోగల ఖండాంతర రాకెట్లను (ఐ. సి. బి. ఎం.) ఇంకా మధ్యతరహా రాకెట్లను చైనీయులు తయారు చేస్తున్నారని పత్రికలలో వచ్చిన వార్తలు మీమో ప్రభుత్వానికి నమ్మదగిన సమాచారం ఏదీ ఇతర్రా అందలేదనీ రక్షణ మంత్రి శ్రీ జగజ్జీవన్ రామ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

శ్రీ ఎం. కె. మొహతా అడిగిన ప్రశ్నకు శ్రీ జగజ్జీవన్‌రామ్ సమాధానమిచ్చారు.

శ్రీ నిరంజన్‌వర్మ, శ్రీ గౌరీమురహరి చైనాలోని రాకెట్ల ముప్పును ప్రభుత్వం ఏవిధంగా ఎదుర్కొన దలచినదని అడుగగా, శాస్త్ర విజ్ఞానం పురోగతి చెందినట్లయితే మనకు రాకెట్ విధ్వంసక రాకెట్లు వుండవచ్చునన్నారు. అప్పుడు వాటిని ఉపయోగిస్తామని, మనకు తెలిసినంతవరకు అలాంటి ఆయుధం ఇంకా రూపొందలేదని, రూపొందినే దానివల్ల మనం తప్పకుండా ప్రయోజనం పొందుతామని ఆయన తెలిపారు.

శ్రీ విరంచిన్‌వర్మ, శ్రీ గౌరీమురహరి చైనామంచి రాకెట్లముప్పును ప్రభుత్వం ఏవిధంగా ఎదుర్కొన దలచినదని అడుగగా, శాస్త్ర విజ్ఞానం పురోగతి చెందినట్లయితే మనకు రాకెట్ విధ్వంసక రాకెట్లు వుండవచ్చునన్నారు. అప్పుడు వాటిని ఉపయోగిస్తామని, మనకు తెలిసినంతవరకు అలాంటి ఆయుధం ఇంకా రూపొందలేదని, రూపొందినే దానివల్ల మనం తప్పకుండా ప్రయోజనం పొందుతామని ఆయన తెలిపారు.

మంగళవారాలలోపల

అదనపు నిధులు

రాష్ట్ర ప్రభుత్వంచే చురుకుగా పరిశీలన:

అసెంబ్లీ విద్యామంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : పురపాలక సంఘాలు ఎదుర్కొంటున్న తీవ్ర పరిస్థితిని పరిష్కరించేందుకుగాను వాటికి అదనపు నిధులు కేటాయించే విషయాన్ని ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని, విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు న

'దసరా బుల్లోడు'లో యస్. వి. రంగారావు, నూతన్ కుమార్, చంద్రకళ

★ విడుదలైన చిత్రాలు ★

జూలీస్యూకర్, గ్రిగరీపెక్

విజయవాడలో 'పెద్ద తెర' థియేటర్ "ఊర్వశి"

సినిమాలకు కీలకమైన నగరం విజయవాడలో సినిమాలు చూడడానికి పూర్తి ఉన్నవాళ్లకన్నా జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిపోయే జనమే ఎక్కువమంది ఉంటారు. ప్రత్యేక సదుపాయాలు ఎక్కువ ఆకర్షణ, అతుకుల యంత్రాలూ ఆ పైన ఎయిర్‌కండిషనింగ్ ఉన్న థియేటరులు ఈ ఊరికి— నిజమే పరిశ్రమ అభివృద్ధికి కూడా చాలా అవసరం. ఈ అవసరాన్ని పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టి మరీ ఆ పక్కనే ముస్తాబు చేసుకుంటున్న మేనక థియేటర్‌లు కొన్నాళ్లక్రితం విజయవాడ వచ్చి పోయే ప్రజానీకానికి ప్రత్యేక ఆకర్షణలుగా చూసి తీరవలసిన మంచి రాలుగా ఉంటాయనటంలో సందేహంలేదు.

70 మిల్లీమీటర్ల చిత్రాలను చూపించే తెర 35 మిల్లీమీటర్ల తెరకన్నా రెండింతలుంటుంది. మామూలు చిత్రాలకు మాటా పాటా అన్నీ ఒకే చోటనుంచి అదే తెరపైనుకనుక ఉంటి వస్తాయి. కాని ఈ 70 ఎం.ఎం. ప్రొజెక్టర్‌కు 70 ఎం. ఎం. తెరకు మధ్య స్టీరియో ఫోనిక్ శబ్దం ఆరు మార్గాలలో ఉంటుంది. దీనివల్ల బ్రహ్మాండమైన, తెరమీద కనవడే దృశ్యాలలో దూరంగా ఉన్నవుడు శబ్దాలు దూరంనుంచి దగ్గరగా ఉన్న దృశ్యాలలో శబ్దాలు దగ్గరనుంచి వింటున్న అనుభూతి కలుగుతుంది. ఆడిటోరియంలో ఈ కొననుంచి ఆ కొనకు ఆక్రమించుకున్న తెరమీద రెండు బొమ్మలు అనగా రెండు పాత్రలు ఈ కొనవిలకరు ఆకొనవి ఒకరునిలబడి మా న్లాడు తున్నా పోట్లాడుతున్నా ఆ చప్పుళ్లనీ ఆ వైచిత్ర్యాన్ని వారి మధ్యగల దూరాన్నిబట్టిరింప జేస్తాయి.

ఈ థియేటర్‌లో కొలంబియా పిక్చర్స్/కార్పొరేషన్‌వారి మెక్‌నాస్ గోల్డ్ అనే చిత్రంతో ప్రదర్శనలు ప్రారంభించారు. శుభం.

మక్‌నాస్ గోల్డ్ చిత్రం గురించి

పెద్ద తెరకు భారీయెత్తున ఎత్తుకొనడానికి పౌరాణిక చారిత్రాత్మక జానపద గాథలే దాగుంటాయి. వాటిలో కొంత మిత్ ఉంటుంది. ఈ మక్‌నాస్ బంగారం కథ కూడా అంతే.

అమెరికన్ల అరిజోనారాష్ట్రంలో ఎక్కడో బంగారం లోయలు గుట్టలు కొండలు ఉన్నాయని వీటిని మనిషి కంట పడకుండా చేతికి చిక్కకుండా కాపాడే అభూత శక్తులు కూడా ఆవహించి ఉంటాయని పుక్కిట పురాణాల అనాదిగా వినిపిస్తున్నాయట. స్థానికులైన రెడ్ ఇండియన్ తెగల్లో బంగారం నిక్షేపాల గురించి చాలా రకాల గాథలున్నాయట. అపాచీ అనే రెడ్ ఇండియన్ తెగవారి నమ్మకంలోకూడా అలాంటిదే ఒక కొండల మధ్య బంగారం లోయ ఉంది. అది కేవలం పుక్కిట పురాణంగా కొట్టి పారేయడానికి వీల్లేదు. అపాచీ నాయకుడు ప్రెయిరీడాగ్ దగ్గర ఆ బంగారు లోయకు పోయే మార్గం అంటే బొమ్మలు గీసి గుర్తులు పెట్టిన చిత్రపటం ఉంది. అంతేనా ఆడామ్ అనే రుస్సాపాపి తాను బంగారం గుట్టలను లోయలను చూసానంటున్నాడు. కాని ఆ బంగారు పర్వత సానువును చూశానన్న ఆడామ్ కథ కాలానికి గ్రహించాడు. కథా కాలం నూరేళ్ల క్రితమట.

ప్రెయిరీడాగ్ దగ్గర మ్యాప్ ఉన్నదని సంగతి కొలరడోకే తెలుసు. కొలరడో చట్టాన్ని ధిక్కరించినవాడు. ఈ బంగారం కొండను పట్టుకునే నిమిత్తము మంది మార్బలాన్ని తీసుకుని, త్రోవలో ఇంగా అనే కన్నెపిల్ల

తండ్రిని తుపాకుల కోసం దోచుకుని ఆ కన్నె పిల్లనుకూడా బందీగా తీసుకుని బయలుదేరుతున్నాడు. కాని ఊరోగానే హైడిలీబర్గ్‌కు చెందిన మార్షల్ మకాన్నా చేతిలో ప్రమాద వశాత్తు ప్రెయిరీడాగ్ చచ్చిపోవడం బంగారు లోయలకు దారి చూపించే మ్యాప్ మెకాన్నాకు దొరకడం జరిగిపోయాయి. మెకాన్నాకి బంగారంకన్నా పేకాటంటేనే ఇష్టంట.

ఆ మనిషి ధైర్యసాహసాల్లోగాని యుద్ధ నైపుణ్యంలోగాని బలపరాక్రమాల్లోగాని జాన్ కొలరడోకి తీసిపోకుని వారి తత్వాలే భిన్న ధృవాలు. మకన్నా మ్యాపును నిప్పుల్లో పారేస్తాడు. బంగారం లేదు, లోయా లేదు, అంతా కట్టుకథ అంటాడు. కొలరడో, మకాన్నాని చంపి ఉండేవాడుకాని మకన్నా తలకాయలో మ్యాప్ దాచుకున్నాడన్నది అతనికి తెలిసిపోయింది. పేకాడే వాళ్లకి జ్ఞాపక శక్తి అమోఘం. అందుకే 'పద' ఆ బంగారు నిక్షేపాలకు దారి చూపించమని మకన్నాను బందీగా తీసుకుని బయలుదేరుతాడు కొలరడో!

అయితే అపాచీల బంగారం లోయల గురించి ఇంకా చాలామందికి తెలుసు. హైడిల్‌బర్గ్‌నుంచి చాలామంది పెద్దలు బయలుదేరారు. కొలరడోకు ఏరు దాటాక తెప్ప కాల్చడం బాగా తెలుసు. అందర్నీ చేర్చుకున్నాడు. నాయకుడైనాడు. మకాన్నాతో బేరం పెట్టాడు. ఆ బంగారం ఉన్నదన్న చోటికి మకాన్నా తీసుకుపోతే— మకాన్నాకి అతని తుపాకులు ఇంగా అనే అమెరికన్ సైన్యాధికారి కూతుర్ని కూడా ఇచ్చేస్తాడు. కావాలంటే తతిమ్మా అన్నీ యిచ్చేస్తాడు— ఒక్క తన ప్రాణాలు బంగారమూ తప్ప. మకాన్నాకి గత్యంతరం లేదు. మకాన్నా గైడుగా పాటి సంచారం లేని అడవులు లోయలు గుట్టలు కొండలు ఎడారులగుండా నదులూ వాగులూ దాటుతూ వారి అన్వేషణ సాగుతుంది. వీరిని వెంటాడుతూ సార్జెంట్ టిబ్స్ కూడా ఉంటాడు. అతని గుండుమీద వెంట్రుకలు లేవు గాని లోపల వత్తకాలు జాస్తి—

కొలరడో బృందంలో హాటిటా అనే రెడ్ ఇండియన్ రాక్షసుడులాంటివాడు ఉన్నాడు. హాష్‌కెక్ అనే రెడ్ ఇండియన్ రంభ లాంటి వడతి ఉన్నది. హాష్‌కెక్ మకాన్నా

'తుపాకి రంగడు'లో ఉదయకుమార్

"సుహానాసఫర్"లో శివ్‌కుమార్, శారదా

ఉన్న ఈ బృందంలో రెడ్ ఇండియన్ బాణాలకు ప్రకృతి మూడో నేత్రపుతీక్షణపిక్కణాలకు చాలామంది రాలిపోతారు. చివరకు ప్రెయిరీడాగ్ శవంతో హాటిటా, ఇంగా, హాష్‌కెక్ మెకన్నా, కొలరడో, వీరితో వాటాదారుగా చేరిన సార్జెంట్ టిబ్స్ షేకింగ్ రాక్ దగ్గరికి వస్తారు. ఆ షేకింగ్ రాక్ అనే ధ్వని స్తంభంలాంటి పర్వత సానువు మేహూర నందుకుంటూ ఉంటుంది. దాని వెనుకనుంచి సూర్యోదయమైనప్పుడు నిక్షిప్తంగా ఉన్న బంగారు లోయల్లోకి మార్గం అయిపడుతుంది !

హోహో ! అంతా బంగారమే. రాళ్లూ చప్పులూ లేవు. వీళ్లూ వాగులూ లేవు అంతా బంగారమే !

ఇప్పుడా బంగారాన్ని సాధ్యమయినంత పట్టుకోవాలన్న దాహమే అందరిలో ఉంది. కాని పోకర్ మొహంగల మెకాన్నా తలకాయలో ఏముందో తెలియదు. కొలరడో చంపేస్తాడు రనుక ముందు ఇంగా తను, తప్పుకోవాలన్నదే అతని ప్లాను. నిజమే కొలరడో టిబ్స్ ను హాటిటా చేత చంపించేస్తాడు. కాని హాటిటా రెడ్ ఇండియన్ అపాచీ బంగారాన్ని అభూత శక్తులు కాపాడుతున్నాయి, దాన్ని ఇతరులకు పనివ్వకూడదు. దొరికితే అది రెడ్ ఇండియన్

(మిగతా 6 వ కాలంలో



"విక్రమార్క విజయం"లో యస్. వి. రంగారావు, జయబి బ్రహ్మాజీ, జయబి గారి

సుహానా సఫర్

సెంచరీ ఫిలిమ్స్ వారు యూస్టమన్ రంగులో తీసిన చిత్రం ఆగా వారంరోజుల్లో విడుదలైంది. సంగీతదారులు గిరీష్‌మర్చంట్.

సినిమా కథానాయకుడు కావాలంటే మనిషి అన్న అట్టుంచి చక్కగా పాటలు పాడుతూ రావాలి. "నేనే పాటా లేని వాడు కాకూడదు. పనిలేనివాడు పాటవచ్చిన వాడు అవ్వాలి. చిత్రంగా తన్నులు తినగలగాలి. అందమైన అమ్మాయితో కలసి ప్రయాణం చేయటం అంతమనుకైనపేమాకాదు. పైగా ఆ అమ్మాయిని తిరిగి అప్పచెపితే వాళ్ళనాన్న 5 లక్షలు రూపాయలు బహుమానం ఇస్తాడులంటే ఇక ఆ అమ్మాయినికాపాడుతూ కూడా ప్రయాణం చేయడం కష్టం మాత్రమేనా ప్రమాదం కూడాను. 'సఫ్నా' అనే రాయబహదూర్ నారి ముద్దుల పట్టి లాంటోళ్లనుంచి "సఫ్నా మందరుణ్ణి" వెతుక్కుంటూ పారిపోతుంది. ఆ ప్రేయుడు ఒక రచయిత. ఆ రచయిత భావకవిత్వం, ప్రేమకవిత్వంచదివి తన్మయం చెందిన 'సఫ్నా' కలలు కనడం ప్రారంభిస్తుంది. అతని రూపు రేఖా వి లాసాలు పూహించుకుని అతను వున్నాడుకున్న "పుల్ వాడీ"కి కొన్ని వందల మైళ్ళదూరం పారిపోతుంది. వీళ్లా పోతా తండ్రిగారి ఖజానాలోనుంచి వో దోసెడు వందరూపాయల కాగితాలు నల్లపర్సులో దోపేసుకుని ఎర్రని స్పోర్ట్స్‌కారు ఎక్కి పోట్టెగావుండే "స్కర్ట్" వేసుకుని మరీ పారిపోడం ప్రారంభిస్తుంది. త్రోవలో ఆ ఎర్రకారుకు మారేళ్ళు నిండుతాయి.

వో మంచి "టపు"న దారికి అడ్డంగా పెట్టుకున్న సునీల్ అనే యువకుడు యీ ఎర్రని అమ్మాయియొక్క ఎర్రని కారు నాశనానికి పరోక్షంగా కారకుడవుతాడు. "అమ్మాయి బేకార్"వు తుంది. అబ్బాయిని తీసు యిచ్చేయ కొనేస్తాడంటుంది. పీట్ చేశాడు. అంతేత అమ్మాయి సఫ్నా జీప్‌లో నుంచి పారిపోతుంది.

సునీల్ అతిరథుడు లోఫర్‌అనేసు ంరక్షించటానికి వెంటపడతాడు. గిరాండాలు, డాకూలు వొళ్ళుహూనమయ్యేలా వుతికేసి సరే అనేసు రక్షిస్తూ వుంటాడు. తోపాటే వాళ్ళకి రెండు నృత్యగాన బృందాలు తటస్థ పడతాయి— అంతా పరదాగానే గడచిపోతూంటుంది. ఎవరికి ప్రేక్షకులకి—కథా నాయకుడికి మాత్రం వొళ్ళు హూనం అలా పోతూ వుంటుంది —కథాంతం ఏమవుతుందో వేరే చెప్పవక్కరలేదు—అమ్మాయి తండ్రినో అందరూ కనిగారి గ్రామం చేరుకునేసరికి అమ్మాయి—ప్రాణమానాలు కాపాడిన "లోఫర్‌ను" గొప్ప ప్రేమకుపాత్ర ధైర్యశాలిగా అందరూ గుర్తించి అందుకు గుర్తుగా అతన్ని సన్నాయి వొళ్ళుగప్పి లాంగ్‌షాట్‌లో ముద్దుపెట్టుకుంటూ వుంటుంది.

శర్మిలాటాగూర్, అనిలచటర్జీ, ఆమీషాపటేల్ అలీఖాన్ ఒక్కతేడెమో భారతీయ తారలు "మినీస్కర్ట్స్"లో అందంగా వుంచదిరుకో వచ్చు ను. శర్మిలాకు యీ చిత్రంలో పెద్దగా నటించ వలసిన అవసరం లేక పోయినా చిలక పన్నివేశంలో ప్రతిభను వ్యక్తంచేసింది. శశికపూర్ సునీల్‌గా హీరోయిన్‌గా నటించినప్పుడు బాగున్నాడు. అతని నేత్రం ముద్రిగా ముద్రివున్న కాస్సేపు గొప్ప హాస్యం చేశాడు.

లక్ష్మీకాంత్ ప్యారేలాల్ తయారుచేసిన పాటలు వినడానికి ఉల్లాసకరంగానే వున్నాయి కాని పేనేపథ్యసంగీతమే ఒక్కసారి కనిపిస్తుందేమి? అనిపిస్తుంది చిత్రంఆద్యంతం కాలక్షేపంగా వుంటుంది. కథానాయకుడు ప్రేమగురించి చివరదేశ ఉపన్యాసం కూడా ఇస్తుంది. ప్రేమంటే పూలపెజ్జ కాదు ముళ్ళకిరీటంకూడా ఎంటాడు. అంతవరకూ కథానాయిక ముళ్ళకిరీటమే పెట్టినా యీ వాక్యం విన్నవెంటనే పూలపెజ్జయే ప్రేమ నుకూ అన్నట్లు దేన్నిచ్చే ప్రేమిస్తున్నాను సునీల్ అంటూ.....

ఒంప్రకాష్, కె. యస్. సింగ్, భగవాన్, అతిథాపటేల్, సుధీర్‌మాహాస్ కృష్ణ, ప్రభృతులంతా కథలో తోడులేక పోయినా చిన్న చిన్న పాత్రలలో చిత్రాన్ని రక్తికట్టించారు. డైరెక్టర్ విజయ్.

దీదార్

జగన్‌కిశోర్ తీసిన దీదార్ చిత్రంలో నరికొత్త కాకపోయినా కొత్త అమ్మాయిలు కొత్త అబ్బాయిలు హుషారుగా నటించారు. దీదార్ అంటే కనను అని అర్థం. ఆ పేరు కు రకంగా ఈ చిత్రానికి అతుకుతుంది. పవిత్ర భారతదేశపు బాలి పౌరులు చూడాలని ఉవ్విళ్లూరే దృశ్యాలు కొన్ని ఈ చిత్రంలో దర్శనమిస్తాయి. కొన్ని సెన్సారు వాళ్ళు మింగేశారు కాని తన్మయాని కూడా మంచి హుషారుగా ఉన్నాయి. యువతీ యువకులు చూసి ఆనందించే అలా చేయకూడదని తెలుసుకునే సన్నివేశాలు చాలా ఉన్నాయి. దీదార్‌లో — ఒకే అమ్మాయిని ఇద్దరు అబ్బాయిలు పాళ్ళ అన్నదమ్ములైతే అనను వెంటాడకూడదు అన్నది ప్రధాన్యమైంది. కథ టూకీగా ఇలా ఉంటుంది. కిషన్, అమర్ అనే అన్నతమ్ములు ఆడపిల్లలు మగ పిల్లలు కలసివెళసి ఒకే బల్లమీద కూర్చునే కాలేజీలో స్థానను పెరేడ్ ఇస్తున్నట్టు నంచరిస్తూ మధ్య మధ్య క్లాసులకు వెళ్తూ ఉంటారు. అమ్మాయి హై రు కారులో, అబ్బాయిలు మోటారు స్కూటర్ బండ్ల మీద కాస్సేపు పాడుకోవడం అయిన తరువాత పెద్దవాడు కిషన్ బుద్ధిమంతుడుగాఅమ్మాయి మీనా గుర్తిస్తుంది. దాంతో అమర్ ఒళ్ళు మండిపోతుంది. కిషన్‌ని చావతన్నేస్తాడు. కాని రహస్యం ఏమిటీ అంటే కిషన్ అమర్ అన్న కాదు, పెద్ద కోటీశ్వరుడు టాకూర్ శ్యామ్‌సింగ్‌గారి కుమారుడు. ఆ కుర్రవాణ్ణి అమర్ తండ్రి ఎస్టేటు మానేజర్‌యొక్క కుట్రనుంచి కాపాడి తెచ్చి పెంచుతాడు. అంతేతన అమర్‌ను కిషన్ సంరక్షణార్థం ఉత్త రవుకీగాకూడా పెంచుతాడు తండ్రి. ఆ కారణాన అమర్ కిషన్ వేషంలో వచ్చి వాడైపోయిన టాకూర్ శ్యామ్‌సింగ్‌గారింటికి వెళ్తాడు. మీనా ఆ ఎస్టేటు మానేజరు విలన్ అయిన కె.ఎన్. సింగ్ కూతురే. అమర్ మీనాకు నిజం చెబుతాడు. వదినగారిగా గౌరవిస్తాడు. చివరకి అమర్ వీర సాహసాలను ప్రదర్శించి విలన్‌ని చంపేస్తాడు. కిషన్‌కూడా చేయూతనిస్తాడు.

తీరజ, ప్రేమేంద్ర, అంజనాలు అమర్, కిషన్ మీనాలుగా డైరెక్టర్ చెప్పుచేతల్లో హుషారుగా ఏ ఆట ఆడమంటే ఆ ఆట గొప్పగా ఆడారు. వీళ్ళకు మంచి కథ ఛన్స్ వచ్చినట్టు అని అనిపించుకుంటారు. వీళ్ళకు అనిల సహకార్యం సెక్సులుటింగ్‌గా చిన్న చిన్న రెండు రంగు నుక్కులను దుస్తులుగా ధరించి కాబోలు అనబడు రౌ రౌ నృత్యాలు చేసిన జయశ్రీ టి ఇస్తుంది. ఈ చిత్రంలో షాన్నా సంగీత రచన వింటే ఈమెకు పుడుస్తున్నా హిందీ రంగంలో ఎక్కువ పాపులారిటీ డిమాండ్ ఉండాలనిపిస్తుంది. ఈ రంగుల చిత్రం భాంగ్రా నృత్యం ఒక చిన్న స్టేజిమీదే అయినా మొత్తం పంజాబ్ అంతా చూపించేస్తుంది. గొప్ప హుషారుగా చిత్రీకరించారు. ఆ తర్వాత ఆశిక్

"నా తమ్ముడు"లో ప్రేమ్ నారాయణ్, రాజబాబు, అల్లు రామలింగయ్య



"ద్రోహి"లో యస్. హులత్సు - నాగభూషణం

తుపాకీ రంగడు

పగ అనేది మానవుని దానవునిగా మార్చగలదు. పగ చల్లారిన పిదప మళ్లీ సాధారణ మానవుడుగా మారగల అవకాశమూ ఉన్నది. ఏమయినా నిర్గుణము, చట్టబద్ధమయిన వ్యవహారము అవసరమని చాటి చెప్పే కథా చిత్రమే తుపాకీ రంగడు. విజయనిర్మల పిక్చర్స్‌వారి

అన్నపూర్ణ ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రం బాక్సాఫీస్ మూటగా కురవళా ఆరిగింది.
చంద్రమోహన్, కుమారి పద్మిని, దర్శకుడు వి. మధుసూదనరావు

ఈ చిత్రం ఆంధ్రలో ఈ నెల 18న విడుదలవుతున్నది. మద్రాసు రాజకుమారి థియేటరులో ఈ నెల 14వ తేదీ ఉదయం ఈ చిత్రం ప్రీవ్యూ యిచ్చారు.

భైరవుడు తాను చేయని దొంగ నేరానికి జైలు పాలయాడు. శిక్ష కాలంలో భార్య చనిపోయింది. కుర్రవాడు తప్పిపోయాడు. జైలు నుంచి విడుదలయాక భైరవుడు తుపాకి ధరించాడు. తనకా దుస్థితి కల్పించిన సమాజంపై దాడి సాగించాడు. అనుచరులను ప్రోగు చేసుకున్నాడు. కాలం గడచింది. గంగన్న అనే ఆసామి వద్ద రంగడు అనే విశ్వాసపాత్రుడయిన నౌకరున్నాడు. ఉండ్రుడ ఉత్తమంగా ఉండు. గంగన్న రెండవభార్యతమ్ముడు భుజంగం ఈ రంగడిని హతమార్చే ప్రయత్నాలు సాగించాడు. అతడికి గంగన్న మొదటి భార్య కూతురు శాంతను వివాహమాడి ఆస్తి కాజేయాలన్న తలంపు వచ్చింది. రంగడికి శాంత పరిచయమయింది. రంగడికైతే ఏదో నేరం మోపి ఇంట్లోంచి వెళ్లగొట్టించాడు భుజంగం. ఇంతలో రంగడు భైరవుని స్థానం చేరుకున్నాడు. ఆ ఇద్దరూ ఎవరో కాదు. తండ్రీ కొడుకులే! భైరవుడు మారిపోయాడు. తుపాకితో వెళ్లి శాంతకు బలవంతపు పెండ్లి ఆపి తన వెంట తీసుకువచ్చి కోడలిగా చేసుకున్నాడు. వారి జీవనం పోయిగా సాగుతున్నది. కాని భుజంగం భైరవుడు నుంచి దీపిన మాటాతో కలసి రంగడిపై దాడులు సాగించాడు. భైరవుని చంపివేసే రంగని కుమారుని ఎత్తుకుపోయాడు. ఉగ్రుడయిన రంగడు తుపాకీ ధరించాడు. తుపాకీ రంగడయాడు. ఎవరకు ఏమి సాధించాడు ? పగ తీర్చుకున్నాడా?

భైరవుడుగాను, రంగడుగాను ఉదయకుమార్ ద్విపాత్రాభినయం ప్రతిభావంతంగా ఉన్నది. శాంతగా జయంతి నటన ఉదాత్తము, ఉన్నతము అయినదిగా ఉన్నదని చెప్పవచ్చు. ఆ పాత్ర సౌమ్యాన్ని బాగా పోషించింది. విజయలలిత నృత్యాలు రెండు ఉన్నాయి. బాలకృష్ణ, నరసింహరాజు, నాగప్ప, రాజానంద్, ఎ.ఎల్.ఎ. నాయుడు, రమ, విజయప్రభ, ధీర్జిబభిత, జెబి శ్యామ్ మొదలగువారు నటించారు. జయంతితో చిత్రీకరించిన జోల పాట బాగున్నది. అపుడ్ చోర్ దృశ్యాలు ఒక అలంకరణ.

చిత్రానికి దర్శకుడు : ఆమంచర్ల శేషగిరిరావు, నిర్మాత : సి.హెచ్.ఎన్. వర్మ, సమర్పణ : వి. దొరస్వామిరాజు.

డి. కె. ఎం.

వేరానామ్ జోకర్

రాజకపూర్‌తీసిన వేరానామ్ జోకర్ చిత్రం నిడివి 15 గంటలుంటుంది. మనోజ్ కుమార్, ధర్మేంద్రా, పద్మినీ, సినిమా మొదలైన వారితో రాజకపూర్‌గా ఇంటర్‌జెక్ట్ కిషన్ సంగీతంతో ఈ చిత్రం ఇవాళ దేశం అంతటా విడుదలవుతున్నది.

ఎహసాన్

జయ్‌ముఖర్జీ, అంజానా, రాజేంద్రనాథ్, బాలి, హెలెన్, కె.ఎన్. సింగ్, మదన్‌పురి, అరుణా ఇరాని, మలోచనబర్జీ, సుందర్, జానీ వ్యాసీ, షబ్నం మున్నగువారితో సర్వంచిత్ర నిర్మించిన ఈస్ట్‌మన్‌కలర్ హిందీచిత్రం ఎహసాన్ గూడదారి కథ. కథ ఆర్.కె. దెవర్జీ, స్క్రీన్‌ప్లే, మాటలు : మహమ్మద్ సరోమ్, పాటలు మజ్రూహ్ సుల్తాన్‌పురీ సంగీతం సమకూర్చారు.



ఎక్సైడ్ నాణ్యత సాటిలేనిది

మద్రాసు, మైసూరు, ఆంధ్రప్రదేశ్, కేరళ మెయిన్ ఏజెంటు
ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లి.,
తుమ్రాసు - కోయంబత్తూరు - బెంగుళూరు - సికింద్రాబాద్ - ఎర్నాకుళం.

EJAC-I (GEC-H) 754



శాసనసభ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు

కొద్ది సవరణలతో రాష్ట్ర శాసనసభ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : రాష్ట్ర శాసన సభలో ప్రతి సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు దాదాపు 3 గంటల పేపు సమావేశం జరిపి, శాసనసభ వ్యవహారాల నిర్వహణకు సంబంధించిన నిబంధనలు 361 కొద్ది సవరణలతో ఆమోదించింది.

ఈ నిబంధనల సవరణకు సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షులుగా ఒక సంఘం నియమించబడింది. ఆ సంఘం వారి సిఫార్సుల ననుసరించి దేశంలోని అన్ని శాసన సభల నిబంధనలు కూడా పరిశీలించి, ఈ సంఘంసమగ్ర నిబంధనలు తయారు చేస్తుంది.

సభా కార్యక్రమాలన్ని ఇంగ్లీషులో నిర్వహించాలని ప్రస్తుత నిబంధనావళి తెప్పింది. తెలుగులో అనే పదం కూడా చేర్చాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకోరారు. దానిపై విద్యామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ అధికార భాష చట్టం క్రింద శాసన సభ వ్యవహరించేందుకు కూడా తెలుగులో చేయడానికి ఒక ప్రకటన చేయవలసి ఉన్నది. అది త్వరలో చేస్తామనీ, తెలుగు భాషను పెట్టడంలో ఎవరికీ అభ్యంతరం లేదనీ ఉద్ఘాటించారు. దానిపై శ్రీ వావిలాల ఆ సూచనను గురించి పట్టుపట్టలేదు.

ఈ వేళ సాయంత్రం ప్రభుత్వానికి, ప్రతిపక్షాలకు, సయోధ్యతో, సామరస్యంతో పర్యవసానాలు కావడంతో, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో, సరస నల్లాపాలతో జరిగిపోయింది. ఒక మంత్రి మీద తీవ్రమైన ఆరోపణలు ఉంటే, ఆయనపై ప్రత్యేకంగా విశ్వాసరాహిత్య తీర్మానము ప్రతిపాదించడానికి అవకాశం ఉండాలని శ్రీ బద్రీ విశాల్‌పిట్టీ కోరారు. దేశంలో ఎక్కడా అట్టి ఏర్పాటు లేదనీ, విశ్వాస రాహిత్య తీర్మానం ప్రభుత్వంపై తేవాలనీ సభాపతి సూచించారు. శ్రీ పిట్టీ తమ సవరణ గూర్చి పట్టుపట్టలేదు.

ప్రభుత్వ రంగంలో ఉన్న పరిశ్రమల పర్యవేక్షణకు, పార్లమెంటులో వలె ఇక్కడకూడా 16 మంది సభ్యులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిబంధనల సంఘం తీసిన సూచనలు ఆమోదించారు.

సభా కార్యక్రమాలు జరగడానికి కనీసము మొత్తం సభ్యులలో 10వ వంతు మంది సభ్యులు ఉండాలని ఆమోదించారు. కనీసం సగం మంది అయినా హాజరు అవాలని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి సూచించినప్పుడు, కనీస సభ్యుల సంఖ్య ఇప్పుడు మంత్రులై ఉన్నారనీ, సగం మంది పెట్టినట్లయితే, సభ్యులు రాక అసలు బండి నడవదనీ ప్రతిపక్ష సభ్యుడు చలోక్తి చేశారు.

సభలో బడ్జెట్ ప్రవేశ పెట్టాక, సభ్యులు బడ్జెట్‌ను పరిశీలన చేయడానికి వీలుగా ఇది వరకు నాలుగు రోజులు వ్యవధి ఉండేది. అది 48 గంటలుగా మార్చబడింది. అయితే బడ్జెట్‌పై జరిగే చర్చకు ఇది వరకు నాలుగు రోజులు ఉండగా ఇప్పుడు సభవారు చెప్పిన ప్రకారం ఆరు రోజులు ఉంటుంది.

ఆయా శాఖల పద్దులపై జరుగ వలసిన చర్చకు ఇది వరకు 20 రోజులు ఉండగా సభవారు ఆమోదించిన ప్రకారం మరి రెండు రోజులు పెరుగుతుంది.

విరామ సమయం నాలుగు రోజులు ఉండాలని ప్రతిపక్షం వారు అనగా, మరనాడే చర్చ జరగాలని కొందరు పట్టుబట్టారు. కాని చివరకు బడ్జెట్ ప్రవేశ పెట్టాక 48 గంటలు విరామం ఉంటే చాలు నని అందరూ అంగీకరించారు.

గవర్నరు ప్రసంగం చేసే సమయంలో ఎవరైనా గౌరవ సభ్యుడు అగడం చేస్తే వారిని ఏమి చేయడానికి ఇది వరకు ఉన్న నిబంధనలలో ఏ ఏర్పాటులేదు. సభాపతుల సమావేశంలో ఈ విషయం చర్చలో ఉన్నది కనుక, దానిపై ఒక నిర్ణయం జరిగాక, సభలో ఒక నిర్ణయం చేసుకోవచ్చునని సభాపతి సూచించారు.

మద్రాసులో వలె సంఘటన జరిగిన తరువాత వచ్చే సమావేశంలో అట్టి సభ్యునిపై తగు చర్య తీసుకొనడానికి సభాపతికిఅధికారం ఇస్తూ మద్రాసులో ఉన్న నిబంధన మాదిరి ఇక్కడ కూడా ఒక నిబంధ పెట్టాలనిముఖ్యమంత్రి సూచించారు. గౌరవ సభ్యులు ఏదో అగడం చేస్తారని ఇప్పుడు ఏదో ఊహించి ఏదో చర్య తీసుకోవాలని తల పెట్టడం బాగుండలేదని ప్రతిపక్ష సభ్యులు సూచించారు. అంతా సవ్యంగా నడుస్తుందని ప్రతిపక్ష నాయకులు హామీ ఇచ్చినందున ముఖ్యమంత్రి తమ సవరణ గూర్చి పట్టుబట్టలేదు.

ఈ సందర్భంలో శ్రీ పి. రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్ ప్రసంగం చేయబోగా కీర్తిశేషులు టంగుటూరి ప్రకాశం పంతులుగారు సభా కార్యక్రమాలకు అడ్డు తగిలిన సందర్భంలో సభాధ్యక్షులుగా గూడా ఏమీ చేయలేక పోయిన సందర్భాలను డా. టి. వి. ఎస్. చలపతిరావు, వావిలాల ఉదహరించారు.

———o:o———

పంచాయతీరాజ్య మంత్రి శ్రీ తోట రామస్వామి 60 వ జన్మదినోత్సవం (7-12-70) నాడు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్ క్లబ్‌లో సన్మానసభ జరిగినప్పుడు తీసిన ఈ చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు, సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులను చూడవచ్చు.

పి. ఎల్. 480 క్రింద ప్రతి దిగుమతి

వాషింగ్టన్ దృష్టికితెచ్చినట్లు కెనెత్ కీటింగ్ ప్రకటన

బొంబాయి, డిశంబరు 17 : పి.ఎల్. 480 క్రింద అమెరికానుంచి ప్రత్తిని త్వరగా దిగుమతి చేయవలసిన అవసరాన్ని చాలా గట్టిగా వాషింగ్టన్ దృష్టికి తేవడం జరిగిందనీ, అమెరికా రాయబారి శ్రీ కెన్నెత్ బి. కీటింగ్ నిన్న లుక్కడ పత్రికా రేఖరుల సమావేశంలో చెప్పారు.

1970 జూన్ ఆరు వరకు పి.ఎల్. 480 క్రింద 437000 బేళ్ల ప్రత్తి దిగుమతి మంజూరయింది. కాగా వర్తమాన సంవత్సరం దిగుమతి కార్యక్రమం చర్చలో ఉన్నది.

పాకిస్తాన్‌కు అమెరికన్ ఆయుధాల సరఫరా గురించి ప్రస్తావిస్తూ, పరిమిత పరిమాణంలో మాత్రమే సరఫరా చేయబడుతున్నవని, ఆయుధాల సరఫరా కోసం అమెరికాను భారత్ కోరలేదని, శ్రీ కీటింగ్ తెలిపారు.

అధికారులు మర్యాదగా ప్రవర్తించడం అత్యవసరం

దురుసుగా వ్యవహరించిన ఐ.ఎ.ఎస్. అధికారిపై చర్య: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతటి హోదా గల ప్రభుత్వ అధికారులైనా, తోటి అధికారులతో, ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో, సభ్యతతో, మర్యాదగా వ్యవహరించడం ప్రధానంగా అవసరమని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసన సభలో చెప్పారు.

ఎక్సైజు శాఖకు చెందిన ఒక ఐ.ఎ.ఎస్. గ్రేడు డిప్యూటీ కమిషనర్ కొంత కాలం క్రిందట తాటిచెట్ల వేలంపాట సందర్భంలో, ఐ. ఎ. ఎస్. గ్రేడుకు చెందిన వాణిజ్య పన్నుల అధికారి పట్ల అమర్యాదగా ప్రవర్తించి, ఆయనను సస్పెండ్‌చేయించడంపై హైకోర్టు తీర్పునిస్తూ, ఐ. ఎ. ఎస్. అధికారులు వ్యవహరించవలసిన తీరునుగురించి చేసిన వ్యాఖ్యానాలపై శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) చేసిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఐ. ఎ. ఎస్. అధికారి అయినంత మాత్రాన ఎవరికైనా మరొక అధికారిపై పెత్తనం చెలాయించే ప్రత్యేక స్థానం ఏమీ ఉండదనీ, తాను ఐ. ఎ. ఎస్. అధికారిని గనుక వేలంపాట సమయంలో ఎదుటి అధికారికి కుర్చీ వేయవద్దని అనడం సరైన పద్ధతి కాదని, ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

హైకోర్టు తీర్పు ప్రతి అందిన తర్వాత, ఈ కేసులో ప్రభుత్వం గైకొనవలసిన చర్య గైకొంటుందని, ముఖ్యమంత్రి హామీఇచ్చారు.

అగౌరవ పర్చబడిన వ్యక్తియే సస్పెండ్ కూడా అయినారని ముఖ్యమంత్రిని ఉద్దేశించి సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అనగా, ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. హైకోర్టు తీర్పు ప్రతి అందగానే, ఈవిషయంలో ఏమిచేయాలో ఆలోచించ గలమని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రజలపట్ల, శాసన సభ్యులు మొదలైన వారిపట్ల కొంత మంది ఐ. ఎ. ఎస్. అధికారుల ప్రవర్తన సరిగా ఉండడం లేదని, శ్రీ తులాబందుల నాగేశ్వరరావు (కా.కాం) ఫిర్యాదు చేశారు. ఈ అధికారులలో వర్గతత్వం బాగా పెరుగుతున్నదని, ప్రభుత్వం ఈ అధికారుల ప్రవర్తన విషయంలో కొన్ని మార్పులు తీసుకు రావాలనీ, ఆయన అన్నారు.

ఐ. ఎ. ఎస్. అధికారులలో వర్గతత్వం ఏర్పడడం శ్రేయస్కరం కాదని, వారు వారి విధులను నిష్పాక్షికంగా నిర్వర్తించాలని, ముఖ్యంగా ప్రజలు, ప్రజా ప్రతినిధుల విషయంలో వారి ప్రవర్తన హుందాగాను, మర్యాదగాను ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు.

హైకోర్టు తీర్పు దృష్ట్యా అధికారులు ప్రజా సంబంధాల విషయంలో తమ నడవడికి మెరుగు పర్చుకొనాలని ఆదేశిస్తారా అని శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (మి.క) అడిగారు.

ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఇందుకు ప్రత్యేకంగా ఆదేశాలు అవసరం లేదని ఒకరిని అవమానపరచాలనే భావం సామాన్యంగా ఎవరికీ ఉండదనీ, కావాలంటే అటువంటి ఆదేశాలు యిస్తామని, తమను గురించివారిలో వారు పెద్దపెద్ద అభిప్రాయాలు ఏర్పర్చుకున్నప్పుడు యిటువంటి యిబ్బందులు వస్తూ వుంటాయని అన్నారు. రెండేళ్ళు అధికారంలో ఉండి, కొన్ని దెబ్బలు తగిలితే, మెల్లగా వారే అన్ని విషయాలు తెలుసుకుంటారని, ఆయన చెప్పారు.

ఈ అధికారులు సరిగా ప్రవర్తించకపోతే, ప్రస్తుత నిబంధనల ప్రకారం వారిపై చర్యలు గైకొనడానికి అవకాశం లేదు గనుక, క్రమక్షణ చర్య గైకొన గలిగేందుకు వీలుగా నిబంధనలు మార్చించాలని, శ్రీ జి. వెంకటరెడ్డి (కా.కాం) అన్నారు.

ఈ విషయంలో పరిస్థితి ఏమిటో తమకు తెలియదు గాని, ప్రజాస్వామ్య యుగంలో ఉన్నప్పుడు అధికారులు తమ బాధ్యతలను గుర్తెరిగి వ్యవహరించాలని ముఖ్య మంత్రి పేర్కొన్నారు.

———o:o———

కలకత్తా, డిశంబర్ 17 : ఇక్కడకు 120 కిలోమీటర్ల దూరంలోగల మిడ్నాపూర్ జైలులో నిర్బంధించబడి ఉన్న పెక్కు మంది తీవ్రవాదులు, నిన్న జైలు వార్డర్లలో కలహించి గాయపడ్డారని, యిక్కడి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వోద్యోగుల సమన్వయ సంఘానికి వార్త అందింది.

అయితే అధికారికంగా ఈ వార్త ధ్రువీకరించబడలేదు.

ఆసియా క్రీడోత్సవాలు:

సైకింగ్‌లో థాయ్‌లెండ్‌కు మూడు స్వర్ణపతకాలు

బాంగ్‌కాక్, డిశంబర్ 17 : ఆసియా ఆటల పోటీల సందర్భంగా జరిగిన సైకిల్ పందేలలో నిన్న థాయ్‌లెండ్ మూడు స్వర్ణ పతకాలను గెలుచుకున్నది.

10 వేల మీటర్ల దూరం సైకిల్ త్రొక్కే పందెంలో థాయ్‌లెండ్‌కు చెందిన చైరాన్స్ సోపాన్‌పోంగ్ స్వర్ణ పతకాన్ని సంపాదించారు. అతడు 17 నిముషాల 13.90 సెకెన్లలో గమ్యాన్ని చేరుకున్నాడు. దక్షిణ కొరియాకు చెందిన జంగ్ కోవన్ 17 నిముషాల 14.90 సెకెన్లలో లక్ష్యాన్ని చేరుకుని రజతపతకాన్ని, మలేసియాకు చెందిన జాపాంగ్ 17 నిముషాల 15.29 సెకెన్లలో గమ్యాన్ని చేరి కాంస్యపతకాన్ని సంపాదించారు.

1600 మీటర్ల దూరం సైకిలు పందెంలో మలేసియాకు చెందిన ఇబ్రహింఫిజిల్ 2 నిముషాల 26.40 సెకెన్లలో లక్ష్యాన్ని చేరుకుని బంగారు పతకాన్ని పొందారు.

థాయ్‌లెండ్‌కు చెందిన సోన్‌చాయ్‌జంత్ర సమిత్ 2 నిముషాల 27.21 సెకెన్లలో ద్వితీయుడుగా వచ్చి రజతపతకాన్ని ఫిలిప్పీన్స్‌కు చెందిన రాబర్టోక్విరిమిట్ 2 నిముషాల 27.21 సెకెన్లలో తృతీయుడుగా వచ్చి కాంస్యపతకాన్ని చూరగొన్నాడు.

800 మీటర్ల దూరం సైకిల్ త్రొక్కే పందెంలో థాయ్‌లెండ్‌కు చెందిన క్రిస్ గ్సాన్‌ఒరావుదీ ఒక నిముషం 05.86 సెకెన్లలో గమ్యాన్ని చేరుకుని స్వర్ణపతకాన్ని దక్షిణకొరియాకు చెందిన క్యాంగ్ సన్‌సమ్ ఒక నిముషం 05.87 సెకెన్లలో చేరుకుని రజతపతకాన్ని, ఫిలిప్పీన్స్‌కు చెందిన రోలాండ్ గువాస్ 1 నిముషం 06.07 సెకెన్లలో చేరుకుని కాంస్య పతకాన్ని సంపాదించారు.

4800 మీటర్ల పందెంలో థాయ్‌లెండ్‌కు స్వర్ణపతకం, ఫిలిప్పీన్స్‌కు రజత పతకం, దక్షిణ కొరియాకు కాంస్యపతకం లభించాయి.

బాస్కెట్‌బాల్‌లో భారత్‌పై ఇజ్రేల్ గెలుపు

ఆసియా బాస్కెట్‌బాల్ ఫైనల్స్‌లో ఇజ్రేల్ జట్టు గత రాత్రి భారత్ జట్టును 82—74 స్కోరుతో ఓడించింది. ఆట ప్రథమార్ధం ముగిసే సమయానికి ఇజ్రేల్ భారత్‌ల స్కోరు 39—32గా ఉన్నది.

భారత జట్టులోని హరిదత్ బాగా ఆడి అంతకన్నా ఎక్కువగా 25 పాయింట్లు సంపాదించాడు. ఇజ్రేలీ ఆటగాండ్రు ఎత్తుగా ఉండడంతో భారతీయ ఆటగాండ్రు దక్కటారియా, రాజగోపాల్, మాత్యూలు దూరం నుంచే బంతిని విసరి చాలా పాయింట్లు తెచ్చారు. అయితే ఆట చివరలో ఇజ్రేలీలకు బాగా పాయింట్లు వచ్చాయి.

హాకీలో మలేసియాపై పాకిస్తాన్ గెలుపు

ఒలింపిక్ చాంపియన్స్ అయిన పాకిస్తానీ హాకీ జట్టు నేడు మలేసియాను 5—0 గోలులతో ఓడించి ఆసియా హాకీ ఫైనల్స్‌కు చేరుకున్నది. ఆట ప్రథమార్ధంలో పాకిస్తాన్‌కు మూడు గోలులు రావడంలో మలేసియన్లు ఖంగు తిన్నారు. ఈ పోటీని 400 మంది ప్రేక్షకులు మాత్రమే తిలకించారు. ఇంభోలో ఎక్కువగా భారతీయులు గాండ్రు, పాకిస్తానీ ఆటగాండ్రు ఉన్నారు. ఈవేళ మధ్యాహ్నం భారత్, జపాన్‌ల మధ్య జరిగే సెమీఫైనల్ పోటీలో ఓడిన జట్టుతో శనివారంనాడు మలేసియా పోటీ పడ్తుంది. రేపటి పోటీలో గెలిచినవారికి కాంస్య పతకం వస్తుంది.

నిన్నటికి వివిధ దేశాలకు ఈ విధంగా పతకాలు లభించాయి.

	స్వర్ణ	రజత	కాంస్య
జపాన్	69	44	17
దక్షిణ కొరియా	13	9	19
ఇరాన్	9	7	6
భారత్	6	8	9
థాయ్‌లాండ్	5	12	10
ఇజ్రేల్	5	4	5
ఇండోనేసియా	2	2	10
బర్మా	2	2	7
సింహళం	2	2	0
ఫిలిప్పీన్స్	1	8	10
తైవాన్	1	5	11
సింగపూరు	0	6	10
పాకిస్తాన్	0	2	7
హాంగ్‌కాంగ్	0	2	2
మలేసియా	0	0	4
దక్షిణ వియత్నాం	0	0	1

వాటర్‌పోలోలో భారత్‌కు రజత పతకం

ఆసియా వాటర్‌పోలో ఫైనల్ పోటీలో భారత్ జట్టు కొద్దిలో స్వర్ణపతకాన్నికోల్పోయి, రజత పతకాన్ని మాత్రం సంపాదించుకోగలిగింది. జపాన్ జట్టు 4—2 స్కోరుతో స్వర్ణ పతకాన్ని గెలిచింది. 1951 లో వాటర్‌పోలోపోటీలో గెలిచినతర్వాత అంతర్జాతీయంగా ఏమాత్రం అనుభవంలేని భారత్‌వాటర్‌పోలో జట్టు రజత పతకాన్ని సంపాదించడం గొప్పేనని భావిస్తున్నారు.

చాంద్‌గీరామ్‌కు 15 అంగుళాల బూటు

ఆసియాకు కుస్తీపోటీలలో భారత్‌కు స్వర్ణ పతకాన్ని సంపాదించిన చాంద్‌గీరామ్‌కు బాంగ్‌కాక్‌లో తయారయిన బూట్లు ధర్మమా అని ఆ విజయం లభించినదని చెప్పవచ్చు.

ఆజానుబాహుడయిన చాంద్‌గీరామ్‌పాదాలకు సరిపడేబూట్లు భారత్‌లో లభించలేదు. అయితే బాంగ్‌కాక్‌లోని బూట్లు తయారీదారుడు నిముషాలమీద చాంద్‌గీరామ్‌కు కావలసిన బూట్లు తయారుచేసి ఇచ్చాడు. చాంద్‌గీరామ్‌కు పాదాల పొడవు 15 అంగుళాలు.

ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్‌ల రెండవ క్రికెట్ టెస్ట్ డ్రా

పెర్త్, ఆస్ట్రేలియా, డిసెంబర్ 17 : ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య ఇక్కడ జరిగిన రెండవ క్రికెట్ టెస్ట్ కూడా నిస్సత్తా అయింది.

ఇంగ్లండ్ ఆడగాడు జాన్ ఎడ్రిస్ సెంచరీ కొట్టి తద్వారా ఆస్ట్రేలియా విజయావకాశాలను చెమ్ము చేశారు.

తుది సోర్లరు వివరాలు: ఇంగ్లండు మొదటి ఇన్నింగ్సు 397, రెండవ ఇన్నింగ్స్ ఆరు వికెట్లకు 287 పరుగులు, ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్సు 440 పరుగులు, ఆస్ట్రేలియా రెండవ ఇన్నింగ్స్ మూడు వికెట్లకు 100 పరుగులు.

ఈ రెండు జట్లమధ్య మూడవ టెస్టు డిశంబరు 31 నుంచి జనవరి 5 వరకు మెల్బోర్న్‌లో జరుగుతుంది.



ఈ దిగువ కేంద్రములలో

విజయవాడ				గుంటూరు			
నవరంగ్	ఉ॥ 9-30 గం	మ॥ 3 గం.	రా॥ 8-30 గం.	నాజ్ థియేటర్	ఉ॥ 9 30 గం.	రోజుకు ఒక ఆట మా	
శేష్‌మహల్	మ॥ 12 గం.	సా॥ 5 గం.	రా॥ 9-45 గం	నాజ్ అప్సర	మ॥ 12 గం.	సా॥ 5 గం.	రా॥ 9
విశాఖపట్నం				రాజమండ్రి			
దసపలా చిత్రాలయ	ఉ॥ 9-30 గం	మ॥ 3 గం	రా॥ 8-30 గం.	అప్సర	ఉ॥ 9 30 గం.	మ॥ 3 గం.	రా॥ 8-
మనోరమ	మ॥ 12 గ	సా॥ 5 గం.	రా॥ 9 45 గం.	న్యూ మీటాకీస్	మ॥ 12 గం.	సా॥ 5 గం.	రా॥ 9

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226